# మనజనప్రగతి

జనం కోసం.. అక్షర ప్రగతి...

తెలుగు దినపత్రిక

సంపుటి : 6 సంచిక : 222 పేజీలు : 8 వెల : రూ.2/- ఆదివారం 06 సెప్టెంబర్ 2026 వైయస్ఆర్ కడప

Kadapa, Ananthapur, Chittor, Vishakapatanam, Srikakulam, Elluru, Thirupathi, Ongole, Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool




## 4 రాష్ట్రాల్లో జనగణన

### – ఈ డిసెంబర్ 1 నుంచే షురూ!

**న్యూఢిల్లీ,మన జనప్రగతి సెప్టెంబర్ 05:** కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వచ్చే ఏడాది ఉత్తరాఖండ్, పంజాబ్, ఉత్తర్‌ప్రదేశ్, గోవాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండగా, ఈ రాష్ట్రాల్లో జనగణన ప్రక్రియను కాస్త ముందుగానే నిర్వహించాలని నిర్ణయించింది. దీనికి సంబంధించి తాజాగా షెడ్యూల్ విడుదల చేసింది. ఈ ఏడాది డిసెంబర్ 1న మిగతా2లో...

# పే-రివిజన్ కమిషన్ నియమిస్తాం

## - 2 పెండింగ్ డీఏలను విడుదల చేస్తాం

**● గత ప్రభుత్వం రద్దు చేసిన అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ పునరుద్ధరణ ● ఈహెచ్ఎస్ స్ట్రీమ్ లైన్.. 2022 ఏడాది సరెండర్ లీవుల విడుదల: ముఖ్యమంత్రి చంద్రబాబు**




**అమరావతి,మన జనప్రగతి సెప్టెంబర్ 05:** ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. 12వ పే-రివిజన్ కమిషన్ ఏర్పాటుకు సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. అలాగే పెండింగులో ఉన్న 4 డీఏల్లో 2 డీఏల విడుదలకు ముఖ్యమంత్రి అంగీకరించారు. వీటితో పాటు మరికొన్ని ముఖ్యమైన పెండింగ్ అంశాలకు సీఎం గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సీఎం క్యాంప్ కార్యాలయంలో శనివారం జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌లోని ఉద్యోగ సంఘాల నేతలతో ముఖ్యమంత్రి సమావేశమయ్యారు. గత ప్రభుత్వం పెండింగులో పెట్టిన ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. ప్రస్తుతం రాష్ట్రం ఆర్థికంగా ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించారు. రాష్ట్ర ఆదాయ-వ్యయాల లెక్కలను ఉద్యోగుల ముందు ఉంచారు. రాష్ట్రం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా.... ఉద్యోగుల సమస్యల పట్ల సానుకూలతతో ఉన్నామని ముఖ్యమంత్రి తెలిపారు. మిగతా2లో...

## ఉక్రెయిన్‌పై దాడులకు విరామం.. పుతిన్ కీలక ఆదేశం



**మాస్కో:మన జనప్రగతి సెప్టెంబర్ 05:** రష్యా-ఉక్రెయిన్ మధ్య సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న యుద్ధంలో శనివారంనాడు కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉక్రెయిన్‌పై మూడు రోజుల పాటు దాడులను నిలిపివేయాలని రష్యా సైన్యాన్ని మిగతా2లో...

## రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటా : అయ్యన్నపాత్రుడు



**అమరావతి,మన జనప్రగతి సెప్టెంబర్ 05:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సంచలన ప్రకటన చేశారు. తాను ఇకపై రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోనని స్పష్టంచేశారు. నర్సీపట్నంలో జరిగిన తన జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వయసు పైబడటంవల్ల మిగతా2లో...

# విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు

### టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ముందుకు సాగాల్సిందే: ముఖ్యమంత్రి చంద్రబాబు




**విజయవాడ,మన జనప్రగతి సెప్టెంబర్ 05:** విజయవాడలోని ఏ కన్వెన్షన్‌లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తోపాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు ఉత్తమ ఉపాధ్యాయులు హాజరయ్యారు. చంద్రబాబు ఏమన్నారంటే...దేశ భవిత అయిన విద్యార్థులను తీర్చిదిద్దుతోన్న టీచర్లందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు. రాష్ట్ర అభి వృద్ధి జరగాలంటే ఉపాధ్యాయుల నియామకాలు మిగతా2లో...



## ఏపీలో ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తున్న కూటమి సర్కార్

### - వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి

**అమరావతి,మన జనప్రగతి సెప్టెంబర్ 05:** ఏపీలో నిర్వహించిన డీఎస్సీ 2025 నియామకాల కుంభకోణంలో రోజు రోజుకు కొత్త విషయాలు బయటపడుతున్నాయని వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి ఆరోపించారు. ఈ డీఎస్సీ అక్రమాలపై సోషల్ మీడియా , వివిధ ప్రసార మిగతా2లో...

# 264 ఎకరాల్లో భారీ ప్రాజెక్ట్...



**దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్**

**హైదరాబాద్‌లో టీసీఎస్ రూ.70వేల కోట్ల పెట్టుబడి**

**గ్రీన్ ఎనర్జీ, వాటర్-న్యూట్రల్ డిజైన్‌తో క్యాంపస్**

**ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో కీలక సమావేశం**

**దేశానికే ఇది చారిత్రాత్మక ప్రాజెక్టు: సీఎం రేవంత్**

**హైదరాబాద్,మన జనప్రగతి సెప్టెంబర్ 05:** హైదరాబాద్‌లో భారీ ఏఐ డేటా సెంటర్ ఏర్పాటుకు టీసీఎస్ అనుబంధ సంస్థ హైపర్‌వాల్ట్ ఏకంగా రూ.70,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్ట్‌తో వేలాది మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉండటంతో పాటు, హైదరాబాద్‌కు గ్లోబల్ ఏఐ రంగంలో మరింత కీలక స్థానం దక్కనుంది. పీటీఐ కథనం ప్రకారం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) అనుబంధ సంస్థ హైపర్‌వాల్ట్ హైదరాబాద్‌లో 264 ఎకరాల భూమిని దక్కించుకున్నట్లు శనివారం ప్రకటించింది. ఇక్కడ భారీ స్థాయిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) డేటా సెంటర్ క్యాంపస్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్ట్ కోసం హైపర్‌వాల్ట్, దాని భాగస్వాములు కలిసి రూ.70,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టనున్నారు. ఈ డేటా సెంటర్ సామర్థ్యం మిగతా2లో...




2లో

## ఈనెల 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు

### - అధికారులకు కీలక సూచనలు చేసిన స్పీకర్, ఛైర్మన్

# పే-రివిజన్ కమిషన్ నియమిస్తాం

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు కొన్ని కీలక నిర్ణయాలను సీఎం ప్రకటించారు. 12వ పీఆర్సీ నియామకానికి అంగీకరించారు. అలాగే 1-7-2024, 1-1-2025లకు చెందిన రెండు డీఏల విడుదలకు ఆమోదం తెలిపారు. ఈ రెండు డీఏలను 2026 అక్టోబర్ 1 నుంచి చెల్లించనున్నారు. ఇక 2022 సంవత్సరానికి సంబంధించిన సరెండర్ లీవులను వచ్చే సంక్రాంతికి ఉద్యోగుల ఖాతాలో వేయడానికి అంగీకరించారు. ఇక పోలీసులకు 1 అడిషనల్ సరెండర్ లీవ్‌ను ఈ దసరాకు చెల్లించేందుకు ముఖ్యమంత్రి సుముఖత వ్యక్తం చేశారు. ఇక గత ప్రభుత్వం రద్దు చేసిన పెన్షనర్ల అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను వచ్చే ఏడాది జనవరి నుంచి ఇచ్చేందుకు నిర్ణయించారు. దీంట్లో భాగంగా 70 ఏళు దాటిన వారికి 10 శాతం, 75 ఏళ్లు దాటిని వారికి 15 శాతం మేర అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ వర్తింప చేయనున్నారు. ఇక ఎంప్లాయిస్ హెల్త్ స్కీంను స్ట్రీమ్ లైన్ చేస్తూ వచ్చే నెల నుంచే ఏ నెలకు ఆ నెల ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్‌కు చెల్లింపులు జరపాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల కోసం తీసుకున్న ఈ నిర్ణయాలతో ఏటా రూ.2,880 కోట్లు ప్రభుత్వానికి ఖర్చు కానుంది.

**రూ.30 వేల కోట్లకు పైగా పెండింగ్ బకాయిలు చెల్లించాం**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ..." మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకోవాలి. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా... గత రెండేళ్ల కాలంలో ఒకటో తేదీన క్రమం తప్పకుండా జీతాలు ఇస్తున్నాం.. రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్లు ఇస్తున్నాం. 11 వేల మంది సీపీఎస్ ఉద్యోగులకు ఓపీఎస్ వర్తింపచేశాం. ఉద్యోగులకు సంబంధించి ఉన్న పెండింగ్ బిల్లుల్లో ఇప్పటి వరకు రూ.30,849 కోట్లు క్లియర్ చేశాం. గత ప్రభుత్వం ఇష్టానుసారంగా వడ్డీలకు అప్పులు తెచ్చింది. ఆర్థిక సంస్థలతో చర్చించి రూ.1.50 లక్షల కోట్ల మేర అప్పులపై భారీగా ఉన్న వడ్డీలను రీ షెడ్యూల్ చేసి తగ్గించుకోగలిగాం. ప్రస్తుతం సరాసరి 9.1 శాతం వడ్డీని ప్రభుత్వం అప్పులపై చెల్లిస్తోంది. ఈ భారాన్ని ఇంకా తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నాం. విధ్వంసమైన వ్యవస్థలను నెమ్మదిగా గాడిన పెడుతున్నాం. గత పాలకులు ఉద్యోగులను దగ్గరకే రానీయలేదు. రివర్స్ పీఆర్సీ ఇచ్చారు... అలాంటి పరిస్థితులు ఉద్యోగులు మరిచిపోవద్దు. గత ప్రభుత్వం రిటైరైన ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్‌ను కూడా పెండింగులో పెట్టింది. ఉద్యోగులను అవమానించేలా వాలంటరీలతో కరపత్రాలు పంపిణీ చేయించారు.. హోర్డింగులు పెట్టించారు. పేపర్లో ప్రకటనలు ఇచ్చారు. ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మధ్యవర్తులతోనే మాట్లాడే పరిస్థితి నాడు ఉండేది. సమస్యల పరిష్కారం కోసం నాటి సీఎం కాళ్లు పట్టుకోవాలని అప్పుడు మంత్రులుగా ఉన్న వారు కామెంట్లు చేశారు... అవమానించారు. మంచికి చెడుకు ఉన్న వ్యత్యాసాన్ని ఉద్యోగులందరూ గుర్తించాలి. మేం ఉద్యోగులను గౌరవిస్తున్నాం... సమస్యల పరిష్కారంపై చిత్తశుద్ధితో ఉన్నాం. రిటైర్డ్ ఉద్యోగులు ఇబ్బందులు పడకూడదని వారి సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిచ్చాం. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎప్పుడూ సానుకూలంగా ఉంటాం. ఆర్థిక వెసులుబాటు ఉంటే ఉద్యోగులకు సంబంధించిన ప్రతి సమస్యను పరిష్కరిస్తాం. 2014లో నాడు విభజన తర్వాత ఉద్యోగుల సంక్షేమానికి పెద్ద పీట వేశాం. విభజనకు వ్యతిరేకంగా పోరాడింది ఉద్యోగులే. వారిని గౌరవించాలని.. ఇబ్బందులు వస్తాయని తెలిసినా... 43 శాతం ఫిట్మెంట్ ఇచ్చాం. ఉద్యోగులు వారి సమస్యల గురించి.. యూనియన్ల కోసం పని చేస్తారు. నేను రాష్ట్రం కోసం... ప్రజల కోసం ఆలోచించాలి. ఇందులో ఉద్యోగులూ భాగమే."అని ముఖ్యమంత్రి చెప్పారు.

**గత పాలకుల నిర్వాకం వల్ల పెళ్లిళ్లను వాయిదా వేసుకున్నాం:**

ఉద్యోగులుఉద్యోగుల పెండింగ్ సమస్యలను.. డిమాండ్లను నెరవెరుస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రకటనపై సమావేశానికి హాజరైన ఉద్యోగ సంఘాల నేతల హర్షం వ్యక్తం చేశారు. తమ సమస్యల పట్ల సానుకూలత కనబరిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంలో పీఎఫ్ లోన్లను కూడా ఇవ్వకుండా వేధించడం వల్ల పెళ్లిళ్లను కూడా వాయిదా వేసుకున్న పరిస్థితులు ఏర్పడ్డాయని గుర్తు చేశారు. రిటైర్మెంట్ ఉద్యోగులకు మేలు చేసేలా ఉన్న అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను గత ప్రభుత్వం రద్దు చేసింది. దాన్ని కూటమి ప్రభుత్వం పునరుద్ధరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థల్లోని ఉద్యోగులకు పదవీ విరమణ వయస్సును పెంచినందుకూ కృతజ్ఞతలు తెలియచేశారు. రాష్ట్రానికున్న ఆర్థిక ఇబ్బందులను తాము అర్థం చేసుకున్నామని... రాష్ట్రాభివృద్ధికి, ప్రభుత్వానికి తమ వైపు నుంచి పూర్తి సహకారాన్ని అందిస్తామని ఉద్యోగులు వెల్లడించారు. ఈ సమావేశంలో మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు

(మొదటి పేజీ తరువాయి)

జరగాలన్న ఆలోచనతో తమ హయాంలోనే డీఎస్సీ నోటిఫికేషన్లు ఇచ్చాం.కూటమి ప్రభుత్వం అధికారం లోకి రాగానే తొలి సంతకం కూడా మెగా డీఎస్సీ ద్వారా టీచర్ల నియామకం చేపట్టాం. వైసీపీ నేతలు 350కి పైగా పిటిషన్లను వేసి నియామకాలను అడ్డుకునే ప్రయత్నం చేశారు. వాటన్నింటినీ దాటుకుని నియామకాలు పూర్తి చేసి ఉద్యోగాలు ఇచ్చాం.ఎక్కువ సమయం పాఠశాలలోనే విద్యార్థులను తీర్చిదిద్దే గురుతర బాధ్యతలో టీచర్లు ఉంటారు. భవిష్యత్తును ఊహించి నిర్ణయాలు తీసుకోవటం వల్లే ఐటీ లాంటి విప్లవాన్ని అందిపుచ్చుకున్నాం.పాలనా సంస్కరణలు, టెక్నాలజీ వినియోగం లాంటి అంశాలే మన తెలుగు వారిని అగ్రస్థానంలో నిలబెట్టాయి. విద్యావ్యవస్థలో సమూలమైన మార్పులు వచ్చాయి. టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ముందుకు సాగాల్సిందే నంటూ పిలుపునిచ్చారు.

**ఉద్యోగులు, టీచర్లకు శుభవార్త**

ఉద్యోగులు, టీచర్లకు కూడా ఇవాళ ఓ శుభవార్త తెలియచేయాలని అనుకుంటున్నానని ఉపాధ్యాయ దినోత్సవం సభలో వ్యాఖ్యానించారు. 12వ పీఆర్సీ నియామకానికి ఆంగీకారం తెలియచేశామన్న ముఖ్యమంత్రి,రెండు డీఏల ను ఈ అక్టోబరు నుంచి ఇవ్వాలని నిర్ణయించామని చెప్పుకొచ్చారు. 2022 ఏడాది సరెండర్ లీవ్‌ను సంక్రాంతికి ఉద్యోగుల ఖాతాల్లో వేస్తామని తెలిపిన చంద్రబాబు?, పోలీసులకు ఈ దసరాకు అదనపు సరెండర్ లీవ్ ఇస్తున్నామని ప్రకటించారు.పెన్షనర్లకు అడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్‌ను 10-15 శాతం పెంచుతున్నామని తెలిపారు.ఎంప్లాయిస్ హెల్త్ ఇన్సూరెన్స్‌ను కూడా ప్రతినెలా నిధులు జమ చేసేలా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపిన సీఎం ఆర్థిక ఇబ్బందులు ఉన్నా బాధ్యతగా ఉద్యోగులను కలుపుకుని వెళ్లాలనే నిర్ణయం తీసుకున్ననట్లు చెప్పారు. చంద్రబాబు ప్రకటనలతో కరతాళ ధ్వనులతో హర్షం వ్యక్తం చేసారు ఉపాధ్యాయులు.

# 264 ఎకరాల్లో భారీ ప్రాజెక్ట్...

(మొదటి పేజీ తరువాయి)

గరిష్ఠంగా 1 గిగావాట్ (జీడబ్ల్యూ) వరకు ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఏఐ కంపెనీలు, హైపర్‌స్కేలర్లు ఉపయోగించుకునేలా దీన్ని ప్రత్యేకంగా రూపొందించనున్నారు. అధిక సామర్థ్యం ఉన్న కంప్యూటింగ్ సిస్టమ్స్‌ను నిర్వహించేందుకు లిక్విడ్-కూల్డ్ టెక్నాలజీతో ఈ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు కంపెనీ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. ఈ ప్రాజెక్ట్ వల్ల హైదరాబాద్ ప్రాంతంలో నేరుగా, పరోక్షంగా వేలాది ఉద్యోగాలు వస్తాయని హైపర్‌వాల్ట్ తెలిపింది. ఈ మౌలిక సదుపాయాలను నిర్మించి నిర్వహించేందుకు హైపర్‌వాల్ట్, దాని భాగస్వాములు కలిసి రూ.70,000 కోట్ల వరకు పెట్టుబడి పెట్టనున్నారు. కస్టమర్ల అవసరాలు, టెక్నాలజీలో వచ్చే మార్పులను బట్టి ఈ ప్రాజెక్ట్‌ను దశలవారీగా చేపట్టనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ ప్రాజెక్ట్‌ను రాష్ట్రానికి, దేశానికి "చారిత్రాత్మకమైనది"గా అభివర్ణించారు. ఏఐ విప్లవంలో హైదరాబాద్ ఇప్పుడు ప్రపంచ స్థాయిలో ముందంజలో ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా ఏఐకి అవసరమైన మౌలిక సదుపాయాలపై హైదరాబాద్ దృష్టి పెడుతోందని చెప్పారు. "ఈ దశాబ్దం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ది. ఏఐ మోడల్స్, వాటిని నడిపించే కంప్యూటింగ్ సామర్థ్యం వేగంగా ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలుగా మారుతున్నాయి. ఈ కంప్యూటింగ్ సదుపాయం తెలంగాణలో ఉండటం మనకు ఒక అదనపు ప్రయోజనం" అని రేవంత్ రెడ్డి అన్నారు. డేటా సెంటర్ క్యాంపస్ నిర్మాణంలో గ్రీన్ ఎనర్జీని ఉపయోగించడంతో పాటు, నీటి వినియోగాన్ని సమతుల్యం చేసే డిజైన్ విధానాలను పాటించనున్నట్లు కంపెనీ తెలిపింది.టీసీఎస్ సీఈఓ, మేనేజింగ్ డైరెక్టర్ కె. కృతివాసన్ మాట్లాడుతూ, ఈ ప్రాజెక్ట్ తమ "ఇన్‌ఫ్రాస్ట్రక్చర్-టు-ఇంటెలిజెన్స్" వ్యూహాన్ని మరింత ముందుకు తీసుకెళ్తుందని చెప్పారు. ఏఐకి సిద్ధంగా ఉండే మౌలిక సదుపాయాలను టీసీఎస్ క్లౌడ్, ఏఐ, ఎంటర్‌ప్రైజ్ సామర్థ్యాలతో కలిపి ఈ ప్రాజెక్ట్‌ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. "ప్రపంచవ్యాప్తంగా ఉన్న కస్టమర్ల అవసరాలను తీర్చేందుకు హైదరాబాద్‌కు అవసరమైన స్థాయి, ప్రతిభ, టెక్నాలజీ ఎకోసిస్టమ్ ఉన్నాయి" అని కృతివాసన్ అన్నారు. ఈ భారీ పెట్టుబడి ద్వారా ఏఐ, డేటా సెంటర్ల రంగంతోపాటు విద్యుత్, కూలింగ్, నెట్‌వర్కింగ్, నిర్మాణం, ఇంజినీరింగ్, ఆపరేషన్స్ వంటి అనుబంధ రంగాల్లో కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయి. పర్యావరణానికి అనుకూలంగా గ్రీన్ ఎనర్జీ, వాటర్-న్యూట్రల్ డిజైన్‌తో ఈ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన చర్చలకు 2026 జనవరిలో దావోస్‌లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, టాటా సన్స్ చైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ మధ్య జరిగిన సమావేశం నాంది పలికింది. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం, టీసీఎస్ ప్రతినిధులతో పలుమార్లు చర్చలు జరిపి కొద్ది నెలల్లోనే ప్రాజెక్టును కార్యరూపంలోకి తీసుకొచ్చాయి.దేశంలోని మరో ఐదు రాష్ట్రాల నుంచి పోటీ ఉన్నప్పటికీ తెలంగాణ ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును సాధించింది. ఈ ప్రాజెక్టుతో హైదరాబాద్‌ను గ్లోబల్ ఏఐ, డేటా సెంటర్ హబ్‌గా తీర్చిదిద్దాలన్న ప్రభుత్వ లక్ష్యం మరింత చేరువైంది. ఈ కీలక సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రభుత్వ సలహాదారు కె. రామకృష్ణా రావు, ఇన్వెస్ట్ తెలంగాణ సీఈఓ బి.అజిత్‌రెడ్డి, టీజీఐఐసీ ఎండీ కె. శశాంక, పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణాదిత్య, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ నిఖిల్ చక్రవర్తి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

**- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్**



**హైదరాబాద్,మన జనప్రగతి సెప్టెంబర్ 05:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేయాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధిగా తన బాధ్యతలు నిర్వర్తించని వ్యక్తి ఆ పదవిలో కొనసాగడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ విషయమై ఈ నెల 6న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద 'మహా ధర్నా' నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ధర్నాకు సంబంధించిన సన్నాహక సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రానికి వందేళ్ల నష్టం వాటిల్లిందని విమర్శించారు. "వెయ్యి రోజులుగా ఎమ్మెల్యేగా వేతనం తీసుకుంటున్న కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని, కనీసం తన నియోజకవర్గ ప్రజలకు కూడా అందుబాటులో ఉండటం లేదు. ప్రతిపక్ష నేతగా ఆయన పూర్తిగా విఫలమయ్యారు" అని ఆరోపించారు. కేసీఆర్ వైఖరిని ప్రజల దృష్టికి తీసుకెళ్లడానికే ఈ నిరసన కార్యక్రమం చేపడుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. ఇదే వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామని ఆయన తెలిపారు. ఈ మహా ధర్నాను విజయవంతం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు.

# 4 రాష్ట్రాల్లో జనగణన

(మొదటి పేజీ తరువాయి)

జనాభా లెక్కల ప్రక్రియ ప్రారంభం కానుండగా, ఇది వచ్చే ఏడాది అంటే 2027 జనవరి 4 వరకు కొనసాగుతుంది. ఈ జనాభా గణనకు సంబంధించిన వివరాల్ని భారత రిజిస్ట్రార్ జనరల్ (RGI - రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా), సెన్సస్ కమిషనర్ మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ తాజాగా విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. అయితే ఈ 4 రాష్ట్రాల్లోని ప్రజలు ముందుగానే వారి వివరాల్ని నమోదు చేసుకునేందుకు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) సౌకర్యాన్ని కల్పించనున్నట్లు స్పష్టం చేశారు. ఈ ఆప్షన్ జనగణన అధికారిక ప్రక్రియ ప్రారంభమయ్యే ముందు 15 రోజులు అంటే 2026 నవంబర్ 16 నుంచి 30వ తేదీ వరకు అవకాశం ఉంటుందని తెలిపారు.

# ఉక్రెయిన్‌పై దాడులకు విరామం.. పుతిన్ కీలక ఆదేశం

(మొదటి పేజీ తరువాయి)

అధ్యక్షుడు పుతిన్ ఆదేశించారు. క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. యుద్ధం ముగింపు కోసం చర్చలు జరిపే ఉద్దేశంతో అమెరికా ప్రత్యేక ప్రతినిధులు స్టీవ్ విట్‌కాఫ్, జారెడ్ కుష్నర్‌లు మాస్కో చేరుకోవడంతో పుతిన్ తాజా ఆదేశాలిచ్చారు.

రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధాన్ని ముగించేందుకు కొత్త, స్పష్టమైన ప్రతిపాదన తన వద్ద ఉందని అమెరికా అధ్యక్షుడు డొనాల్ ట్రంప్ చెప్పిన మరుసటి రోజే అమెరికా ప్రత్యేక ప్రతినిధుల మాస్కో పర్యటన చోటుచేసుకుంది.కాగా, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ సైతం చర్చల వేళ దాడులు చేసుకోవద్దని శుక్రవారంనాడు రష్యాకు ప్రతిపాదించారు. తమ వైపు నుంచి ఎలాంటి దాడులు ఉండవని, ప్రత్యర్థి నుంచి కూడా ఇదే ఆశిస్తున్నామని చెప్పారు. ఉక్రెయిన్, రష్యా మధ్య వైమానిక దాడులు పెరిగిన సమయంలో ఈ దౌత్య ప్రయత్నాలు జరుగుతుండటం విశేషం. శుక్రవారం కీవ్‌లోన ఉక్రెయిన్ భద్రతా సంస్థ ఎస్‌బీయూ ప్రధాన కార్యాలయంపై రష్యా డ్రోన్ దాడి చేసింది. ఈ దాడిలో నలుగురు మరణించగా, పలువురు గాయపడ్డారు. యుద్ధం ప్రారంభమైన తర్వాత జరిగిన అత్యంత ప్రముఖ దాడుల్లో ఇది ఒకటిగా చెబుతున్నారు. రాత్రికి రాత్రి 167 డ్రోన్లను రష్యా ప్రయోగించినట్టు ఉక్రెయిన్ వైమానిక దళం తెలిపింది.

# రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకుంటా : అయ్యన్నపాత్రుడు

(మొదటి పేజీ తరువాయి)

విశ్రాంతి తీసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.అయ్యన్న అసెంబ్లీ స్పీకర్‌గా తనకు మిగిలి ఉన్న మూడేళ్ల కాలంలో నియోజకవర్గంలో పనులు, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడానికి ప్రాధాన్యమిస్తానని ప్రకటించారు. గత 31 ఏళ్లుగా తన పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించే సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామని తెలిపారు. మరోవైపు రేపు నర్సీపట్నంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో 'బీసీ ఐక్య వేదిక సదస్సు' నిర్వహించనున్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కూటమి ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్లు కల్పించి విద్య, ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇస్తుంటే.. వైసీపీ మాత్రం బీసీల హక్కులపై రాజకీయం చేస్తూ కుట్రలు పన్నుతోందని టీడీపీ నేతలు మండిపడ్డారు. వైసీపీ కుట్రలను తిప్పికొట్టేందుకు బీసీ వర్గాలన్నీ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

# ఏపీలో ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తున్న కూటమి సర్కార్

(మొదటి పేజీ తరువాయి)

మాధ్యమాలు విస్తృతంగా వాస్తవాలను ప్రచారం చేస్తుండగా వాటి అకౌంట్లను చంద్రబాబు బ్లాక్ చేయిస్తున్నారని ట్విటర్‌లో విమర్శించారు.నిజాన్ని వెలికితీసేందుకు సీబీఐ విచారణకు అంగీకరించడానికి బదులుగా, ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న గొంతుకలను అణచి వేయాలని చూస్తుందని పేర్కొన్నారు. వాక్ స్వాతంత్ర్యం, భావ ప్రకటనా స్వేచ్ఛ అనేవి భారత రాజ్యాంగం హామీ ఇచ్చిన ప్రాథమిక హక్కులని గుర్తు చేశారు. కేవలం వారి ప్రశ్నలు రాజకీయంగా ఇబ్బందికరంగా ఉన్నాయనే కారణంతో ప్రతిపక్షాలను, మీడియాను, కార్యకర్తలను , పౌరుల గొంతు నొక్కే హక్కు ఏ ప్రభుత్వానికీ లేదని స్పష్టం చేశారు.చంద్రబాబు నాయుడు, మీరు దేనికి భయపడుతున్నారు? ప్రశ్నలకా లేక సమాధానాలకా? డీఎస్సీ నియామకాలలో ప్రతిరోజూ వెలుగులోకి వస్తున్న ఆధారాలు అబద్ధమైతే, ప్రజల ముందుకు వచ్చి వాస్తవాలతో వాటిని తప్పు అని నిరూపించాలని డిమాండ్ చేశారు. డీఎస్సీ పరీక్షలు కూడా రాయకుండానే , టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ లో ఉత్తీర్ణత సాధించకుండానే ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇచ్చినప్పుడు మిమ్మల్ని మీరు ఎలా సమర్థించుకుంటారని ప్రశ్నించారు. అవకతవకలకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# ఈనెల 7 నుంచి అసెంబ్లీ సమావేశాలు

**హైదరాబాద్,మన జనప్రగతి సెప్టెంబర్ 05:** సోమవారం నుంచి తెలంగాణ అసెంబ్లీ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. సభ్యులు కోరిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని అధికారులకు సూచించారు. సమావేశాల నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శాసన వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ అధికారులు, డీజీపీ, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. గత సమావేశాల కంటే వేగంగా, సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా జరిగే అవకాశం ఉందని గుత్తా అన్నారు.సభకు సంబంధించిన అన్ని శాఖల అధికారులు సమావేశాల సమయంలో అందుబాటులో ఉండాలని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి? ఆదేశించారు. సభ్యులకు అందించే మెటీరియల్‌ను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ముందుగానే అందించాలని సూచించారు. సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్, ఛైర్మన్ ఆదేశాలు జారీ చేశారు. ధర్నాలు, రాస్తారోకోలు జరగకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటెలిజెన్స్ సమాచారం వేగంగా అసెంబ్లీ అధికారులకు చేరేలా సమన్వయం చేయాలని ఆదేశించారు. సమావేశాల నిర్వహణ కోసం నోడల్ అధికారులను నియమించాలన్నారు.సభ్యుల ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలను ఒకరోజు ముందే అందించాలని అధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. ప్రతి శాఖ నుంచి ఒక అధికారి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని సూచిం చారు. ఉభయ సభల సమావేశాలు ప్రభుత్వ కార్యనిర్వాహక వ్యవస్థ సమర్థతకు నిదర్శనమని శ్రీధర్ బాబు అన్నారు. ప్రభుత్వం తరఫున సమావేశాలకు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. ఈ వర్షాకాల సమావేశాల్లో పలు కీలక బిల్లులు ప్రవేశపెట్టడంతో పాటు, ప్రజలు ఎదుర్కొంటున్న పలు ముఖ్యమైన సమస్యలపై సుదీర్ఘంగా చర్చించే అవకాశాలు ఉన్నాయి. మరోవైపు, ప్రజా సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు విపక్షాలు కూడా సిద్ధమవుతున్నాయి. దీంతో ఈసారి వర్షాకాల సమావేశాలు వాడీవేడిగా సాగే సూచనలు కనిపిస్తున్నాయి. వర్షాకాల సమావేశాలు ఎన్ని రోజుల పాటు కొనసాగుతాయనేది బిజినెస్ అడ్వైజరీ కమిటీ-బీఏసీ సమావేశంలో నిర్ణయించనున్నారు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
06- 09 - 2026

# బయోమెట్రిక్ అప్‌డేట్‌ను త్వరితగతిన పూర్తి చేయాలి

**● ఆధార్ కేంద్రాల్లో సేవల రుసుముల రేట్‌చార్ట్ తప్పనిసరిగా ప్రదర్శించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి.**



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి సెప్టెంబర్ 05:**-జిల్లాలో పెండింగ్ లో ఉన్న 5 నుండి 15 సంవత్సరాల వయసు ఉన్న 56,790 మందికి, 15 సంవత్సరాలు పైన ఉన్న 37,007 మందికి మొత్తం 93 వేల మందికి తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ ను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి ఆధార్ పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 5 సంవత్సరాలు దాటిన పిల్లలకు నిర్వహించాల్సిన తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టర్ యూఐడీఏఐ ప్రతినిధిని ఆదేశించారు. ప్రతి మండలంలో ఆధార్ సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.పెండింగ్‌లో తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ ను పూర్తి చేసేందుకు ప్రతి నెలా ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించాలని,సంబంధిత క్యాంపులను విద్యాశాఖ,ఐసిడిఎస్,పోస్టల్ తదితర సంబంధిత శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో ఆధార్ నమోదు, అప్‌డేషన్ ప్రక్రియను వేగవంతం చేసి పెండెన్సీని నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలన్నారు. ఆధార్ సేవలు అందించే కేంద్రాల్లో ప్రజలకు అందించే వివిధ సేవలకు సంబంధించిన రుసుముల వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.దివ్యాంగులకు ఆధార్ సేవలు సులభంగా అందించేందుకు రెండు రోజుల ప్రత్యేక ఆధార్ క్యాంప్ నిర్వహించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సమావేశంలో డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ ,స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు అధికారి భాస్కర్ నాయుడు, ఎల్డిఎమ్ మోహన్, ఐసిడిఎస్ పిడి విజయ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్ద మంగళ ఆంజనేయ స్వామి రథోత్సవం



**పత్తికొండ మన జనప్రగతి సెప్టెంబర్ 05:**-పత్తికొండ పట్టణంలోని తేరుబజారులో కొలువైన శ్రీ పెద్ద మంగళ ఆంజనేయ స్వామి రథోత్సవాన్ని శనివారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, ఆకుపూజలు నిర్వహించి పుష్పాలంకరణ చేశారు.అనంతరం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన రథంపై ప్రతిష్ఠించి పట్టణంలోని ప్రధాన రహదారి మీదుగా అంబేద్కర్ సర్కిల్, గుత్తి రోడ్డులోని వడ్డేవారి కట్ట వరకు గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని రథాన్ని లాగుతూ స్వామివారిని స్మరించుకున్నారు. మాజీ ఎంపీపీ నాగరత్నమ్మ, కేడీసీసీ బ్యాంకు మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.రామచంద్రారెడ్డి దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాన్ని నాయి బ్రాహ్మణ సేవా సంఘం, భక్తుల ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలతో అలంకరించారు. గ్రామోత్సవం అనంతరం ఆలయ సమీపంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోమశేఖర్, వైసీపీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, కొమ్ము నెట్టేకల్, నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రతినిధులు, వార్డు సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేసే కూటమి ప్రభుత్వ ధ్యేయం.

**● డోన్,పత్తికొండ నియోజకవర్గాల పరిధిలోని 77 చెరువులకు సాగు,తాగునీటి నీటి విడుదల**



**కర్నూలు బ్యూరో మన జనప్రగతి సెప్టెంబర్ 05:** రెండు నియోజకవర్గాల్లోని ప్రజల, రైతుల అభ్యున్నతి చేయంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యే కే.ఈ. శ్యామ్ కుమార్లు అన్నారు.శనివారం హంద్రీనీవా కాల్వకు సంబంధించి డోన్ పరిధిలో,పత్తికొండ పరిధిలోగల 77 చెరువులకు తాగు, సాగు నీళ్లు వదిలే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, పత్తికొండ శాసనసభ్యులు కే.ఈ.శ్యాంకుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని నీటిని విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు సకాలంలో లేకపోవడంతో అందుబాటులో ఉన్న నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతుల సాగునీటి అవసరాలతో పాటు ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని 77 చెరువులకు నీటిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు.77 చెరువులకు నీరు అందుబాటులోకి రావడంతో డోన్,పత్తికొండ నియోజకవర్గాల్లోని రైతులకు సాగునీటి భరోసా కలగడంతో పాటు, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యకు కూడా ఉపశమనం లభిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.రాష్ట్ర సచివాలయంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుని కలిసి నంద్యాల జిల్లా మంత్రులు,ఎమ్మెల్యేల తరఫున నీటి విడుదలపై విజ్ఞప్తి చేసినట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు.తమ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి హంద్రీనీవా ద్వారా చెరువులకు నీటిని విడుదల చేయడం పట్ల మంత్రి నిమ్మల రామానాయుడుని, రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.రైతుల సంక్షేమం, ప్రజల తాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇస్తూ కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర మౌలికాభివృద్ధితో నగరానికి కొత్త రూపు.

## రూ.2.04 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి టీ.జీ. భరత్ శంకుస్థాపన





**కర్నూలు బ్యూరో మన జనప్రగతి సెప్టెంబర్ 05:**- కర్నూలు నగరంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ రహదారులు, డ్రైనేజీ కాలువలు, తాగునీటి వసతులు, ఉద్యానవనాలు, వీధి దీపాలు తదితర అభివృద్ధి పనులను సమగ్రంగా చేపడుతున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీ.జీ.భరత్ పేర్కొన్నారు. శనివారం ఆయన నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి రూ.2.04 కోట్ల నేషనల్ క్లీన్ ఎయిర్ ప్రోగ్రాం (ఎన్‌క్యాప్) నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.కంట్రోల్ రూం నుంచి ఎస్‌బీఐ మెయిన్ బ్రాంచ్ సర్కిల్ వరకు, అలాగే సుంకేసుల రోడ్డు సెయింట్ జోసెఫ్ డిగ్రీ కాలేజీ నుంచి రెండు వాగుల వరకు సెంట్రల్ మీడియన్ డివైడర్ నిర్మాణానికి రూ.1.66 కోట్లతో కంట్రోల్ రూం వద్ద శంకుస్థాపన చేశారు. అలాగే మార్కెట్ యార్డ్ వెనుక బస్టాండ్ నుంచి ఎస్ఏపీ క్యాంపు మార్గంలో రూ.38 లక్షల వ్యయంతో సీసీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..నగరంలో సాధారణ నిధులు, 15వ ఆర్థిక సంఘం, ఎన్‌క్యాప్ తదితర పథకాల ద్వారా రూ.88.06 కోట్ల నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ, నిర్దేశిత గడువులోపు పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.అదేవిధంగా కొండారెడ్డి బురుజు నుంచి కోట్ల విజయభాస్కరరెడ్డి కూడలి, కిడ్స్ వరల్డ్, రాజ్ విహార్ మీదుగా వై.జంక్షన్ వరకు సుమారు 4 కిలోమీటర్ల మేర రూ.2.23 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు రీ-సర్ఫేసింగ్ పనులు జరుగుతున్నట్లు పేర్కొన్నారు.వీటితో పాటు 14 కూడళ్లు, ప్రధాన రహదారుల వెంట అవసరమైన చోట్ల రూ.30 లక్షల నగరపాలక సంస్థ సాధారణ నిధులతో రోడ్ మార్కింగ్స్, సెంటర్ లైన్స్, ఎడ్జ్ లైన్స్, లేన్ లైన్స్, జీబ్రా క్రాసింగ్స్, రంబుల్ స్ట్రిప్స్ వంటి సూచికలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. వీటి ద్వారా వాహనదారులు,పాదచారులకు స్పష్టమైన మార్గదర్శకత్వం కల్పించడంతో పాటు రహదారి భద్రతను పెంచుతున్నామని చెప్పారు. నగరానికి సరికొత్త శోభ తీసుకొస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు,ఎంఈ మనోహర్ రెడ్డి, గిరిరాజ్, ఏఈ ఖాసిం, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మునిస్వామి, మల్లికార్జున,తదితరులు పాల్గొన్నారు.

# భావి తరాల నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

## సాంకేతికతకు అనుగుణంగా నైపుణ్యాలు పెంచుకుని విద్యార్థులను తీర్చిదిద్దాలి: ఎంపీ బస్తిపాటి నాగరాజు






**కర్నూలు బ్యూరో మన జనప్రగతి సెప్టెంబర్ 05:**-భావి తరాల నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ నైపుణ్యాలను పెంపొందించుకుని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని గురుపూజోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యాశాఖల ఆధ్వర్యంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ తాను కూడా ఎం.ఎస్సీ అనంతరం కాంట్రాక్ట్ లెక్చరర్‌గా ఉపాధ్యాయ వృత్తితోనే ప్రస్థానం ప్రారంభించానని తెలిపారు. విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసంపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుని విద్యార్థులను భవిష్యత్ సవాళ్లకు సిద్ధం చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి, విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

**విద్యార్థులకు జ్ఞానంతో పాటు మానవీయ విలువలు అందించాలి**

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి మాట్లాడుతూ విద్యార్థులకు జ్ఞానాన్ని అందించడం గొప్ప బాధ్యత అన్నారు. పాఠ్యాంశాలతో పాటు విద్యార్థుల ప్రవర్తన, ఆలోచనా విధానం, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల బలాలు, బలహీనతలను గుర్తించి అవసరమైన సమయంలో మార్గనిర్దేశం చేయాలని తెలిపారు.అనంతరం జిల్లాలోని ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించి పురస్కారాలు అందజేశారు. పాఠశాల విద్యాశాఖకు చెందిన 36 మంది, ఇంటర్మీడియట్ విద్యాశాఖకు చెందిన 12 మంది కలిపి మొత్తం 48 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి పురస్కారాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో డీఈవో జి. సుధాకర్, సమగ్ర శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ లోకరాజు, ఇంటర్మీడియట్ ఆర్ఐఓ లాలెప్ప పాల్గొన్నారు.

# గురువుగా సేవలు..రాష్ట్రపతిగా ఉన్నత శిఖరాలు

## తలిశెట్టి సుబ్రహ్మణ్యం

## సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

## విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దుతాం




**వేంపల్లి మన జనప్రగతి సెప్టెంబర్ 05:**-గురువుగా విద్యాబోధన చేసి,దేశ అత్యున్నత పదవైన రాష్ట్రపతి స్థాయికి ఎదిగిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తలిశెట్టి సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు.వేంపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉదయం రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తలిశెట్టి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ..సర్వేపల్లి రాధాకృష్ణన్ ఒక మహోన్నత శక్తి అని, ఉపాధ్యాయుడిగా ఆయన అందించిన సేవలు వర్ణనాతీతమని అన్నారు.క్రమశిక్షణతో మెలిగి రాష్ట్రపతి స్థాయికి ఎదిగి దేశ ప్రజలకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు.

**క్రమశిక్షణతోనే ఉన్నత లక్ష్యాల సాధన..!**

సర్వేపల్లి రాధాకృష్ణన్ చూపిన బాటను నేటి తరం ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఉపాధ్యాయులు సూచించారు.క్రమశిక్షణతో కూడిన విద్యాభ్యాసం విద్యార్థులను అనుకున్న గమ్యం వైపు నడిపిస్తుందని తెలిపారు.ప్రతి ఒక్కరి జీవితంలో గురువుకు ప్రత్యేక స్థానం ఉంటుందని,ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగడం తమకు గర్వకారణమని పేర్కొన్నారు.విద్యార్థులను కేవలం విద్యలోనే కాకుండా నైతిక విలువలు,క్రమశిక్షణతో తీర్చిదిద్ది భావిభారత పౌరులుగా తయారు చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామని ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కృష్ణవేణి,మహబూబ్ బాషా,చెన్నకేశవరెడ్డి,జనార్దన్ రెడ్డి,చంద్రమోహన్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, ధర్మారెడ్డి తదితరులు పాల్గొని సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ఘన నివాళులర్పించారు.

# 60 రోజుల్లో 531 మొబైల్ ఫోన్ల రికవరీ

**- ఆపరేషన్ మొబీ ట్రాక్'లో కడప జిల్లా పోలీసుల ఘనత**




**కడప, మన జనప్రగతి, సెప్టెంబర్ 05:-** పోయిన, దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను గుర్తించి బాధితులకు అప్పగించడంలో వైఎస్సార్ కడప జిల్లా పోలీసులు మరో ఘనత సాధించారు. 'ఆపరేషన్ మొబీ ట్రాక్'లో భాగంగా జూలై 8 నుంచి సెప్టెంబర్ 4 వరకు కేవలం 60 రోజుల్లో 531 మొబైల్ ఫోన్లను సైబర్ క్రైమ్ పోలీసులు రికవరీ చేశారు. వీటి విలువ రూ.1.06 కోట్లు కాగా, బాధితులకు తిరిగి అప్పగించారు.తాజా రికవరీతో 'ఆపరేషన్ మొబీ ట్రాక్'లో 10 దశల్లో ఇప్పటివరకు మొత్తం 7,018 మొబైల్ ఫోన్లు రికవరీ చేయగా, వాటి మొత్తం విలువ రూ.13.73 కోట్లకు చేరింది. సిఈఐఆర్ పోర్టల్, ఐయంఈఐ ఆధారిత విశ్లేషణ, నెట్‌వర్క్ ట్రాకింగ్, డిజిటల్ ఫోరెన్సిక్స్, డేటా అనాలిటిక్స్ వంటి సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి పోలీసులు ఫోన్లను గుర్తించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐపీఎస్ మాట్లాడుతూ, సైబర్ క్రైమ్ సిబ్బంది నిరంతర కృషి, సాంకేతిక నైపుణ్యం, సమన్వయంతో ఈ రికవరీ సాధ్యమైందన్నారు. మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సిమ్‌ను డిసేబుల్ చేయించడంతో పాటు బ్యాంకింగ్, యూపిఐ ఖాతాలను భద్రపరచుకుని, సిఈఐఆర్ లో ఐయంఈఐ నంబర్‌తో ఫిర్యాదు చేయాలని సూచించారు.మొబైల్ రికవరీలో ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ ఎ. మధు మల్లేశ్వర రెడ్డితో పాటు సిబ్బందిని ఎస్పీ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె. ప్రకాష్ బాబు, డీఎస్పీ ఎన్. సుధాకర్, ఇన్‌స్పెక్టర్ టి. రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా మారని మా తలరాతలు



**వీరబల్లి మన జనప్రగతి సెప్టెంబర్ 05:-**ఎన్ని ప్రభుత్వాలు మారినా మా తలరాతలు మాత్రం మారలేదంటూ కడప జిల్లా వీరబల్లి మండలం వీరబల్లిలోని ప్రభుత్వ వైద్యశాల కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ సిబ్బంది వాపోయారు. కొంతకాలంగా తమ బతుకులు కాంట్రాక్టు కే పరిమితం అయ్యాయని వారు వాపోయారు. శనివారం వారు వైద్యశాల ఎదుట నిరసన చేపడుతూ ధర్నా నిర్వహించారు. వారు ప్రభుత్వం వెంటనే తమను పర్మనెంట్ చేయాలని అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులు లాగానే తమను కూడా రెగ్యులర్ చేస్తూ అన్ని బెనిఫిట్ లు కల్పించాలన్నారు. 100 శాతం గ్రాస్ తో పాటు పిఎఫ్ సౌకర్యం కూడా కల్పించాలన్నారు. చాలా కాలం నుంచి తాము పనిచేస్తున్నా కనీసం తమకు రిక్వెస్ట్ కింద మ్యూచువల్ ట్రాన్స్ఫర్ అయిన జరిపించాలన్నారు. విధుల్లో ఉండి మరణించిన వారి కుటుంబానికి ఒక ఉద్యోగం తో పాటు రూ.50 లక్షలు ఎక్స్గ్రేషి యా కూడా చెల్లించాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో హసీనా స్టాఫ్ నర్స్,వెంకట కృష్ణయ్య తో పాటు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**- ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన బీజేపీ నాయకులు**



**పత్తికొండ మన జనప్రగతి సెప్టెంబర్ 05:-**ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని హోసూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయులను భారతీయ జనతా పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బి. బ్రహ్మయ్య శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరేంద్రతో పాటు బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పూనా మల్లికార్జున, అసెంబ్లీ కన్వీనర్ గోవర్ధన్, గోరంట్ల, చంద్రన్న, భగవాన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



**తొండూరు మన జనప్రగతి సెప్టెంబర్ 05:-**తొండూరు మండల కేంద్రంలోని వెలసిన ఆంజనేయస్వామి కి శ్రావణమాసం చివరి శనివారం కావడంతో ఉదయం ఆలయ అర్చకులు శ్రీ హరి స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు నిర్వహించి, ఆకుపూజతో అలంకరించి పూజా కార్యక్రమం నిర్వహించారు ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగింది. శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా ఆలయాన్ని భక్తుల ఆధ్వర్యంలో ప్రత్యేకంగా అలంకరించారు.ఆలయ పరిసరాలను విద్యుత్ దీపాలతో అలంకరించడం జరిగింది. గ్రామ ప్రజలందరూ కలిసి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ప్రజలు పాల్గొన్నారు

## పులివెందుల పురపాలక వార్డుల పునర్విభజన,40కి పెంపు

**• సెప్టెంబరు 11 వరకు అభ్యంతరాల స్వీకరణ: మునిసిపల్ కమిషనర్ ఎం.శివ తనూజ**



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి సెప్టెంబర్ 05:** పులివెందుల పురపాలక సంఘం పరిధిలో వార్డుల సంఖ్యను 33 నుండి 40కి పెంచుతూ రూపొందించిన ముసాయిదా విభజన ప్రతిపాదనలపై ప్రజల నుంచి సలహాలు,అభ్యంతరాలు ఆహ్వానిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎం.శివ తనూజ ఒక ప్రకటనలో తెలిపారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ జారీ చేసిన G.O.Ms.No.64 (తేదీ: 24.03.2026) ప్రకారం జనాభా 60,000 దాటి 80,000 లోపు ఉన్న పురపాలక సంఘాలలో కౌన్సిల్ సభ్యుల సంఖ్యను 40కి పెంచాలని ఆదేశాలు జారీ అయ్యాయని కమిషనర్ & డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వారి సర్క్యులర్ (Roc.No.13032/2/2026/H1`2, తేదీ: 04-09-2026) నిబంధనల మేరకు జనాభా,ఓటర్ల సంఖ్య ప్రాతిపదికన ఈ 40 వార్డుల ముసాయిదా విభజనను చేపట్టారని తెలిపారు.ముసాయిదా వార్డు విభజనకు సంబంధించిన 'ఫారం-1' వివరాలను ప్రజల పరిశీలనార్థం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం & అన్ని వార్డు సచివాలయాలు,ఆర్డీవో కార్యాలయం & తహశీల్దార్ కార్యాలయం,అర్బన్ పోలీస్ స్టేషన్,కోర్టు ప్రాంగణం & పోస్ట్ ఆఫీస్,మెప్మా కార్యాలయం & సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం నందు అందుబాటులో ఉంటాయని ఈ ముసాయిదా వార్డు విభజన ప్రతిపాదనలపై ప్రజలకు ఏవైనా సూచనలు,సలహాలు లేదా అభ్యంతరాలు ఉంటే 7 రోజుల్లోగా అనగా సెప్టెంబరు 05,2026 నుండి సెప్టెంబరు 11,2026 సాయంత్రం 5:00 గంటలలోపు పులివెందుల పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్‌కు లిఖితపూర్వకంగా అందజేయాలని కమిషనర్ ఎం.శివ తనూజ కోరారు.

## ఘనంగా ఆంజనేయస్వామి శ్రావణ శనివార పూజలు



**సింహాద్రిపురం మన జనప్రగతి సెప్టెంబర్ 05:** సింహాద్రిపురంలోని పురాతన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణ శనివారాన్ని పురస్కరించుకుని స్వామివారికి విశేష పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి.ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.వేకువజాము నుంచే స్వామివారికి పంచామృతాభిషేకం,సహస్రనామార్చన,అష్టోత్తర శతనామావళి పూజలతో పాటు విశేష ఆకుపూజ నిర్వహించారు.పూజల అనంతరం స్వామివారు భక్తులకు ప్రత్యేక దివ్యాలంకరణలో దర్శనమిచ్చారు.శ్రావణ మాసంలో వచ్చే ప్రతి మంగళ,శనివారాల్లో భక్తులు,ముఖ్యంగా మహిళలు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకుంటారని ఆలయ నిర్వాహకులు తెలిపారు.పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామస్థులు,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో కరువైన క్రీడా సదుపాయాలు

**• పీసీసీ క్రీడా విభాగం చైర్మన్ కమలాకర రావు**

**కాకినాడ మన జనప్రగతి సెప్టెంబర్ 05:-**తమ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో క్రీడలకు ఎన్నో నిధులను వెచ్చించి క్రీడాకారులకు ఎంతో ప్రోత్సాహం అందించేవారమని కానీ నేటి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీరుతో వారికి సదుపాయాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ క్రీడా విభాగం చైర్మన్ జీవీవీఎస్ కమలాకర రావు ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్రంలో క్రీడా స్థలాలు క్రీడాకారుల సమస్యను తెలుసుకునేందుకు రాష్ట్రవ్యాప్తంగా తాను ఎప్పటికీ 19 జిల్లాలు తిరిగానని ఇది 20వ జిల్లా అని చెప్పారు. శనివారం కాకినాడలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు.ఈ సందర్భంగా కమలాకర రావు మాట్లాడుతూ ఎటువంటి ప్రతిభ లేని వారికి తప్పుడు క్రీడా ధృవపత్రాలు ఇచ్చి డీఎస్సీలో ఎంపిక చేసిందన్నారు. 1982లో ఆసియా క్రీడలను దేశంలో నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రోత్సహించి వార్డు ద్వారా యువత పూర్తి పొందేందుకు కలర్ టీవీల్ని ప్రవేశపెట్టిందన్నారు. నీట్ పేపర్ ద్వారా బిజెపి ప్రభుత్వం యువతకు చాలా అన్యాయం చేసిందన్నారు త్వరలోనే దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తుందని క్రీడా విభాగాన్ని బలోపేతం చేసి యువతను ప్రోత్సహిస్తామని కమలాకర రావు చెప్పారు.కాకినాడ నగరంలో ఉన్న ఏడ స్థలాలను తాను వెళ్లి పరిశీలించాలని అక్కడ సౌకర్యాలు లేక కోచ్,క్రీడాకారులు చాలా ఇబ్బందులు పడ్డారనే విషయం తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. విడుదలయ్యే నిధులు పక్కదారి పాడుతున్నాయని కమలాకర్ ఆవేదన వ్యక్తం చేశారు మహిళ క్రీడాకారులుగా ఎదిగేందుకు వారికి అడ్డంకులు సృష్టిస్తున్నారని వారికి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని భరోసా కల్పించారు. త్వరలోనే అన్ని జిల్లాలుగా ఉన్న క్రీడాకారులు సమస్యలు తెలుసుకుని వెబ్ సైట్ ప్రవేశపెడుతున్నట్లు కమలాకర రావు చెప్పారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు, నాయకులు మల్లిపూడి రాంబాబు, చెక్క నూకరాజు, మట్టా ప్రసాద్, తాళ్లూరు రాజు తదితరులు పాల్గొన్నారు.

## మార్కాపురంలో ఘనంగా కృష్ణాష్టమి ఉట్ల కార్యక్రమం



**మార్కాపురం, మన జనప్రగతి సెప్టెంబర్ 05:-**కృష్ణాష్టమి సందర్భంగా మార్కాపురం నెహ్రూ బజార్‌లోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం వద్ద ఉట్ల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శాశ్వత ఉభయ దాతలు, ఇండియన్ గ్యాస్ ఏజెన్సీ డీలర్ పిన్నిక లక్ష్మీప్రసాద్ యాదవ్, యువ న్యాయవాది పిన్నిక నాగార్జున ప్రసాద్ యాదవ్, నాగం రామకృష్ణ యాదవ్, వెంకటేష్ యాదవ్‌లు కార్యక్రమంలో పాల్గొని నిర్వహించారు.యదు వంశ ఆచారాల్లో ఒకటైన కృష్ణాష్టమి వేడుకలను గత రెండు దశాబ్దాలుగా సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతి ఏడాది ఉట్ల కొట్టే కార్యక్రమంలో యాదవులను పెద్ద సంఖ్య లో సమీకరించి ఐక్యంగా వేడుకలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో యాదవులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అధ్వానంగా ఓబులవారిపల్లి మండల కేంద్రం



**చిట్వేలి మన జనప్రగతి సెప్టెంబర్ 05:-**ఓబులవారిపల్లి మండల కేంద్రంలో చెత్త కుప్పలు, పందుల బెడద, మురుగు నీటి సమస్యలు, గ్రామంలో విద్యుత్ దీపాలు లేక చీకటిగా మారినా సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. గ్రామంలో ఎక్కడ చూసినా చెత్త కుప్పలు దర్శనమిస్తుండగా, వాటి చుట్టూ పందుల బెడద రోజురోజుకు పెరిగిపోతోందని ప్రజలు వాపోతున్నారు. పరిశుభ్రత సమస్యతో పాటు పందుల సంచారం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ విషయంపై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్య నిర్వహణపై ఉన్నతాధికారులు ఎన్నో సూచనలు చేస్తున్నప్పటికీ ఓబులవారిపల్లి పంచాయతీలో మాత్రం పరిస్థితి ఎందుకు ఇలా అధ్వానంగా మారిందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రాజకీయ నాయకులు, పంచాయతీ అధికారులు గ్రామంలోని సమస్యలను పట్టించుకోకపోవడంతోనే పరిస్థితి మరింత దిగజారుతోందని వారు విమర్శిస్తున్నారు. బ్రిడ్జి లోకి వృథాగా కొళాయి నీరు,మరోవైపు రైల్వే స్టేషన్ సమీపంలోని బ్రిడ్జి వద్ద కొళాయి నీటిని యథేచ్ఛగా వదిలేయడంతో పెద్ద మొత్తంలో నీరు వృథాగా పోతున్నప్పటికీ అధికారులు స్పందించడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయాన్ని ఎంపీడీవో కార్యాలయం దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బ్రిడ్జి సమీపంలోని హోటళ్లలో భోజనం చేసిన వారు చేతులు రోడ్డుపైనే కడుక్కోవడంతో ఆ మురుగునీరు దుర్వాసనతో పాటు రోడ్డుపై నీరు నిలిచి ప్రజలు జారిపడే పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మండల కేంద్రంలోని పారిశుద్ధ్య సమస్యలు, పందుల బెడద, మురుగునీటి నిల్వ, నీటి వృథా వంటి సమస్యలపై సంబంధిత అధికారులు తక్షణమే దృష్టి సారించి సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు

## న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి

**• పత్తికొండ ఆర్డీఓ కార్యాలయం ఎదుట రెవెన్యూ అధికారులు,సిబ్బంది నిరసన**



**పత్తికొండ మన జనప్రగతి సెప్టెంబర్ 05:-**రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం పత్తికొండ ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నినాదాలు చేశారు.ఏపీ ఆర్ఎస్ఏ యూనియన్ పత్తికొండ డివిజన్ అధ్యక్షులు కే. రామేశ్వరరెడ్డి, కార్యదర్శి సుదర్శన్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు తగిన పరిష్కారం లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగులపై పని భారం రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం స్పందించి ఉద్యోగ సంఘాలతో చర్చలు జరిపి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి వర్గ విరేష్, వీఆర్వో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేంద్ర, బాలరాజు నాయక్, శ్రీదేవి, ప్రశాంత్, సహాయ సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది నాగరాజు, అశోక్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క బాల్య వివాహం జరిగినా మన పోరాటం పూర్తికాదు: రియల్ డైరెక్టర్ ఎస్.రామారావు




**చిత్తూరు మన జనప్రగతి సెప్టెంబర్ 05:-**చిత్తూరు జిల్లాలో బాల్య వివాహాల నిర్మూలన కోసం కృషి చేస్తున్న రూరల్ ఎడ్యుకేషన్ అండ్ లిబర్టీ (రియల్) సంస్థ, నవంబర్ 27ను బాల్య, తొందరపాటు, బలవంతపు వివాహాల నిర్మూలనకు అంతర్జాతీయ దినోత్సవంగా ప్రకటిస్తూ ఐక్యరాజ్యసమితి తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించింది.జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ (జేఆర్‌సీ) నెట్‌వర్క్‌కు రియల్ భాగస్వామ్య సంస్థగా ఉంటూ ప్రభుత్వాలు, పోలీసు వ్యవస్థలు, సమాజాలతో కలిసి బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేస్తోంది. ప్రత్యేక అంతర్జాతీయ దినోత్సవం కోసం జేఆర్‌సీ చేసిన ప్రయత్నాలకు ఐక్యరాజ్యసమితి నిర్ణయం ప్రపంచస్థాయి గుర్తింపుగా నిలిచిందని సంస్థ పేర్కొంది.శనివారం స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు బాల్య వివాహాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అవగాహన ర్యాలీ చేపట్టారు.ఈ కార్యక్రమంలో రియల్ డైరెక్టర్ ఎస్. రామారావు మాట్లాడుతూ, భారతదేశం నుంచి ప్రారంభమైన బాల్య వివాహాల వ్యతిరేక ఉద్యమం ప్రపంచ సంకల్పంగా మారడం గర్వకారణమన్నారు. చట్టాలు మాత్రమే బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టలేవని, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.రియల్ ఆధ్వర్యంలో పాఠశాలలు, గ్రామాలు, పంచాయతీల్లో బాల్య వివాహాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలతో ప్రతిజ్ఞలు చేయించడం, పేద కుటుంబాలను ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అనుసంధానం చేయడం, బడి మానేసిన పిల్లలను తిరిగి పాఠశాలల్లో చేర్పించడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. చిత్తూరు జిల్లాలో ఇప్పటివరకు 419 బాల్య వివాహాలను చట్టపరమైన జోక్యంతో అడ్డుకున్నామని వెల్లడించారు.జేఆర్‌సీ వ్యవస్థాపకుడు భువన్ రిబు ఆధ్వర్యంలో ప్రత్యేక అంతర్జాతీయ దినోత్సవం కోసం ఐక్యరాజ్యసమితిలో ఉద్యమం సాగిందన్నారు. సియెర్రా లియోన్, భారత్ సహా 67 దేశాల మద్దతుతో ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సెప్టెంబర్ 4న ఐక్యరాజ్యసమితి ఆమోదించిందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 5.5 లక్షలకు పైగా బాల్య వివాహాలను నివారించడంలో జేఆర్‌సీ భాగస్వామ్య సంస్థలు సహకరించాయని పేర్కొన్నారు."ఒక్క బాల్య వివాహం జరిగినా మన పోరాటం పూర్తికాదు. బాల్య వివాహాలు లేని సమాజం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలి" అని ఎస్. రామారావు పిలుపునిచ్చారు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక



# ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో వార్డుల పునర్విభజనకు శ్రీకారం..!

- ప్రొద్దుటూరులో 41 నుంచి 52కు వార్డుల పునర్విభజన
- సలహాలు, సూచనలు సెప్టెంబర్ 11లోగా అందజేయాలి:కమిషనర్



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి సెప్టెంబర్ 05:**–ప్రొద్దుటూరు పురపాలక సంఘంలోని 41 ఎలక్షన్ వార్డులను 52 వార్డులుగా పునర్విభజించేందుకు ప్రక్రియ ప్రారంభమైంది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డబ్ల్యు పి.నెం .15782/2026 మరియు బ్యాచ్ కేసుల్లో సెప్టెంబర్ 3న జారీ చేసిన ఉమ్మడి ఉత్తర్వులకు అనుగుణంగా వార్డుల డీలిమిటేషన్‌కు తాజా షెడ్యూల్‌ను ప్రభుత్వం జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీస్ (నగర పంచాయతీలు మరియు మునిసిపాలిటీలను వార్డులుగా విభజించడం) నియమాలు,జి.ఓ.ఎం.ఎస్. నెం.31లోని రూల్ 4(1) ప్రకారం ఫారం నెం.1 నోటిఫికేషన్‌ను ప్రచురించారు.వార్డుల పునర్విభజనపై ప్రజల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించేందుకు నోటిఫికేషన్ ప్రతులను జిల్లా కలెక్టర్ కార్యాలయం, కడప, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, జమ్మలమడుగు,ప్రొద్దుటూరు పురపాలక సంఘం కార్యాలయంతో పాటు ప్రొద్దుటూరులోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల నోటీసు బోర్డుల్లో అందుబాటులో ఉంచారు.పునర్విభజనకు సంబంధించి ప్రజలు తమ సలహాలు, సూచనలను సెప్టెంబర్ 11, 2026లోపు ప్రొద్దుటూరు పురపాలక సంఘం కార్యాలయంలో లిఖితపూర్వకంగా సమర్పించాలని పురపాలక సంఘం కమిషనర్ కోరారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**- భాకరాపేట జడ్పీ హైస్కూల్‌లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు ఘన నివాళి**



**సిద్ధవటం మన జనప్రగతి సెప్టెంబర్ 05:**మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం భాకరాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మీకేశమ్మ మాట్లాడుతూ..విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, సమాజానికి ఉత్తమ పౌరులను అందించిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన సేవలను స్మరించుకుంటూ ప్రతి ఏటా సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. 1952 నుంచి 1962 వరకు భారత ఉపరాష్ట్రపతిగా, 1962 నుంచి 1967 వరకు రాష్ట్రపతిగా ఆయన దేశానికి సేవలందించారని గుర్తుచేశారు. ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన మహనీయుడి స్ఫూర్తితో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామచంద్ర, విజయబాబు, గురవయ్య, మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎల్నినో ప్రభావంతో నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలి

**- జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎన్.డి.విజయజ్యోతి**



**కడప మన జనప్రగతి సెప్టెంబర్ 05:**–కడప జిల్లా వ్యాప్తంగా ఎల్నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, సాగునీటి కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వైఎస్సార్ కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయజ్యోతి అన్నారు. ఎల్నినో ప్రభావంతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.జిల్లాలో సాధారణంగా సుమారు 76,496 హెక్టార్లలో వివిధ పంటలు సాగు చేయాల్సి ఉండగా, ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో నీటి కొరత, వర్షాభావ పరిస్థితుల కారణంగా కేవలం 5,546 హెక్టార్లలోనే పంటలు సాగవుతున్నాయని తెలిపారు. సాగునీటి వనరులు అందుబాటులో లేకపోవడంతో రైతులు బోర్లు, ఫిల్టర్ పాయింట్లు, ఇతర భూగర్భ జల వనరులపై ఆధారపడాల్సి వస్తోందన్నారు.ఇప్పటికే పెట్టుబడులు పెట్టిన రైతులకు పంటలు చేతికి రాకపోతే తీవ్ర ఆర్థిక నష్టాల్లోకి వెళ్లే ప్రమాదం ఉందని విజయజ్యోతి ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, విద్యుత్ సరఫరా, బోర్లకు సంబంధించిన సహాయం అందించాలని కోరారు. రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటిని శాస్త్రీయంగా ప్రణాళిక చేసి సాగుకు వినియోగించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేశారు.

# గురువే జ్ఞానజ్యోతి..జీవితానికి మార్గదర్శి

**- లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం**



**అన్నమయ్య జిల్లా బ్యూరో మన జనప్రగతి సెప్టెంబర్ 05:**–తల్లిదండ్రులు జన్మనిస్తే. .గురువులు జ్ఞానాన్ని అందించి విద్యార్థుల జీవితానికి సరైన మార్గాన్ని చూపుతారని ఎస్.వి. విద్యామందిర్ హైస్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి, లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ పి.ఎస్. హరినాథ్ రెడ్డి అన్నారు.ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ ఆధ్వర్యంలో శనివారం రాయచోటిలోని ఎస్.వి. విద్యామందిర్ హైస్కూల్‌లో గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు.డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యాబోధనతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, బాధ్యతాయుతమైన పౌరస్ఫూర్తిని పెంపొందించడంలో గురువుల పాత్ర మరువలేనిదని పేర్కొన్నారు.లయన్ పి.ఎస్. హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ గురువు సమాజ నిర్మాణానికి మూలస్తంభమని అన్నారు. విద్యార్థులు గురువులను గౌరవిస్తూ వారు చూపిన మంచి మార్గంలో నడవాలని సూచించారు. చెడు అలవాట్లు, దుష్ప్రవర్తనకు దూరంగా ఉంటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని హితవు పలికారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితాన్ని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని, విద్యతో పాటు సంస్కారం, నిజాయితీ, క్రమశిక్షణ, మానవతా విలువలను అలవర్చుకోవాలని సూచించారు.కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి చిత్ర, ఉపాధ్యాయులు రెడ్డప్ప రెడ్డి, రామాంజనేయ రెడ్డి, ప్రసాద్, పాఠశాల యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల్లో నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

- ఉత్సవ కమిటీలకు ఏ.ఎస్.పి విభూ కృష్ణ సూచనలు



**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి సెప్టెంబర్ 05:**–గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసు శాఖకు సహకరించాలని ప్రొద్దుటూరు ఏ ఎస్ పి విభూ కృష్ణ, ఐపీఎస్ సూచించారు. ప్రొద్దుటూరు పట్టణంలోని రామేశ్వరం రోడ్డులో గల తొగటవీర క్షత్రియ కళ్యాణ మండపంలో శుక్రవారం ఏ ఎస్ పి విభూ కృష్ణ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులతో అవగాహన సమావేశం నిర్వహించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో గణేష్ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్న కమిటీలకు చెందిన సుమారు 200 మంది సభ్యులు సమావేశానికి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏ ఎస్ పి మాట్లాడుతూ విగ్రహ ప్రతిష్ఠాపన, గణేష్ ఊరేగింపు, నిమజ్జనం సమయంలో తీసుకోవాల్సిన భద్రతా జాగ్రత్తలను వివరించారు. ట్రాఫిక్ నియంత్రణ, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పాటించాల్సిన నిబంధనలపై కమిటీ సభ్యులకు అవగాహన కల్పించారు.గణేష్ ఉత్సవాల సందర్భంగా డీజేలు, అధిక శబ్ద కాలుష్యానికి కారణమయ్యే కార్యక్రమాలు, బాణాసంచా కాల్చడం, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని స్పష్టం చేశారు. ప్రతి ఉత్సవ కమిటీ పోలీసుల సూచనలు, నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో వేడుకలను నిర్వహించాలని కోరారు.ప్రజల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీసు శాఖ తరఫున అన్ని ముందస్తు చర్యలు చేపడుతున్నామని ఏ ఎస్ పి తెలిపారు. ఈ సమావేశంలో ప్రొద్దుటూరు రూరల్ ఇన్‌స్పెక్టర్ నాగభూషణం, ప్రొద్దుటూరు 11 టౌన్ ఇన్‌స్పెక్టర్ వంశీనాథ్, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల పోటీల్లో హెడ్ కానిస్టేబుల్ రమణకు రెండు బంగారు పతకాలు




**కాకినాడ మన జనప్రగతి సెప్టెంబర్ 05:**–ఈనెల 1వ తేదీ నుంచి 4వ తేదీ వరకు రాజధాని మంగళగిరి ప్రాంతంలో జరిగిన పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ లో కాకినాడ 3 టౌన్ లాండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న ఎంవీ రమణ (హెచ్సి 2622) రెండు బంగారు పథకాలు సాధించారు. ఆయన పురుషుల విభాగం షటిల్ బ్యాడ్మింటన్ 50 ప్లస్, 55 ప్లస్ డబుల్స్ పోటీల్లో ఈ ఘనతను సాధించారు. ఆయనకు మచిలీపట్నం పోలీస్ కంట్రోల్ రూమ్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న సిహెచ్ రామ్మోహన్(1224) తోడయ్యారు.ఈ సందర్భంగా రెండు గోల్డ్ మెడల్స్ సాధించిన రమణ మాట్లాడుతూ ఈ పోటీల్లో పాల్గొని పథకాలను సాధించడం పట్ల తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే తనకు సహకరించిన కాకినాడ జిల్లా పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. గోల్డ్ మెడల్స్ గెలుపు ద్వారా తాను పడిన కష్టానికి ఫలితం దక్కిందని రమణ ఆనందం వ్యక్తం చేశారు.

# అలయన్స్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**కాకినాడ మన జనప్రగతి సెప్టెంబరు 05:**–సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో గొప్పదని అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ అధ్యక్షుడు యాళ్ల రత్నారావు అన్నారు.ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం వెంకటనగర్‌లోని శ్రీనివాసం అపార్ట్‌మెంట్‌లో క్లబ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా రిటైర్డ్ తెలుగు పండితుడు శ్రీపాద సుబ్బారాయుడును శాలువా,పుష్పమాల,జ్ఞాపికతో ఘనంగా సన్మానించారు. పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కొవ్వూరి మునిరెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి కనిపించని శిల్పులని,విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం,మానవతా విలువలను విద్యార్థులకు అందిస్తున్నారని పేర్కొన్నారు. వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చిట్టూరి వీరవరప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను గుర్తించి సరైన మార్గనిర్దేశం చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు.సన్మానం అందుకున్న శ్రీపాద సుబ్బారాయుడు మాట్లాడుతూ తనను ఆత్మీయంగా సత్కరించిన క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడమే ఉపాధ్యాయుల బాధ్యత అన్నారు.కార్యక్రమంలో దిలీప్‌కుమార్ సధనాని, యాదవిల్లి మురళీధర్, జె. కృష్ణప్రసాద్, జె. లక్ష్మావతి, ఆశు సధ్నాని, కె. శ్రీలక్ష్మి, మల్లాడి ఈశ్వరి, సేతు మాధవరావు, మల్లాడి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.12 కోట్లతో 50 అభివృద్ధి పనులకు శ్రీకారం..!

**- సెప్టెంబర్ 6న ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి చేతుల మీదుగా పనుల ప్రారంభం**




**ప్రొద్దుటూరు స్టాఫ్ రిపోర్టర్ మన జనప్రగతి సెప్టెంబర్ 05:**–ప్రొద్దుటూరు పట్టణంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రూ. 12 కోట్ల అంచనా వ్యయంతో 50 అభివృద్ధి పనులకు పరిపాలన ఆమోదం లభించినట్లు మున్సిపల్ కమిషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు. ఈ పనులకు సెప్టెంబర్ 6న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం చుట్టనున్నట్లు వెల్లడించారు. పట్టణంలోని వివిధ వార్డుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి దృష్టికి తీసుకురావడంతో, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌తో పాటు ఇంజనీరింగ్ అధికారులను ఆయన ఆదేశించారు. ప్రజల నుంచి అందిన ఫిర్యాదుల్లో ప్రధానంగా డ్రైనేజీ సమస్యలు, తాగునీటి పైప్‌లైన్ల పునరుద్ధరణ, రహదారుల నిర్మాణం, ఇతర మౌలిక వసతులకు సంబంధించిన అంశాలు ఉన్నాయని కమిషనర్ తెలిపారు. వీటిని ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరించేందుకు సుమారు రూ.12 కోట్ల నిధులతో 50 అభివృద్ధి పనులకు పరిపాలన ఆమోదం లభించిందన్నారు. ఈ పనుల్లో డ్రైనేజీలు, తాగునీటి పైప్‌లైన్ల పునరుద్ధరణ, రోడ్ల అభివృద్ధి తదితర మౌలిక వసతుల పనులు ఉన్నాయని తెలిపారు. సెప్టెంబర్ 6న ఆదివారం పట్టణంలోని వివిధ వార్డుల్లో ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి చేతుల మీదుగా పనులు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందేలా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు కమిషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ తెలిపారు.

# అక్రమ మద్యం విక్రయాలపై ఎక్సైజ్ దాడులు


- 22 మద్యం సీసాల స్వాధీనం..

నలుగురిపై కేసులు నమోదు



**సిద్ధవటం మన జనప్రగతి సెప్టెంబర్ 05:**–ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా సిద్ధవటం ఎక్సైజ్ పరిధిలోని సిద్ధవటం, ఒంటిమిట్ట, అట్లూరు మండలాల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న గొలుసు దుకాణాలపై ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ రాజశేఖర్ తెలిపారు. శనివారం సిద్ధవటం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ...గత నాలుగు రోజులుగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో అక్రమ మద్యం విక్రయాలకు పాల్పడుతున్న దుకాణాలను గుర్తించి దాడులు చేపట్టామని చెప్పారు. ఈ సందర్భంగా 22 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు.మద్యం విక్రయిస్తూ పట్టుబడిన వెంకటయ్య,నాగిరెడ్డి, భాగ్యమ్మ, సహదేవ్‌లపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. అక్రమ మద్యం విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని,నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ నారాయణ పాల్గొన్నారు.

# శ్రీ మందగిరి శనీశ్వరునికి ప్రత్యేక పూజలు



**సిద్ధవటం మన జనప్రగతి సెప్టెంబరు 05:**–మండలంలోని భాకరాపేట సమీపంలో వెలసిన శ్రీ మందగిరి శనీశ్వరాలయానికి శనివారం కావడంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.తెల్లవారుజాము నుంచే జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు ఆలయానికి చేరుకుని శనీశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి తైలాభిషేకాలు నిర్వహించి, కాయ కర్పూరం సమర్పించారు. అనంతరం దీపారాధనలు చేసి ఆలయం చుట్టూ తొమ్మిది ప్రదక్షిణలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనం కోసం భక్తులు బారులు తీరడంతో ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి.శనిదోష నివారణ కోసం ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హెచ్ఎం వద్ది వరలక్ష్మికి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పురస్కారం



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి సెప్టెంబర్ 05:**–పులివెందుల రమణప్ప సత్రం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వద్ది వరలక్ష్మి 2026 సంవత్సరానికి వైఎస్సార్ కడప జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు.ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కడప కలెక్టరేట్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ నిధి మీనా,విద్యాశాఖ అధికారుల చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారాన్ని అందుకున్నారు.విద్యార్థులకు టీఎల్ఎం (బోధనోపకరణాలు), ఆటపాటలు,మోటివేషనల్ కథలతో వినూత్నంగా బోధించడం,సొంత ఖర్చులతో క్విజ్,స్పెల్‌బీ పోటీలు నిర్వహించి బహుమతులు ఇవ్వడం లాంటి విశేష సేవలందించినందుకు ఆమెకు ఈ గౌరవం దక్కింది.ఈ పురస్కారంతో తనపై బాధ్యత మరింత పెరిగిందని,పాఠశాల ప్రగతికి,పిల్లల్లో నైతిక విలువల పెంపునకు మరింత కృషి చేస్తానని పేర్కొన్నారు.ఆమెకు గ్రామస్తులు,అధికారులు అభినందనలు తెలిపారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**గాలివీడు మన జన ప్రగతీ న్యూస్ సెప్టెంబర్ 05:** స్థానిక శ్రీ రవి చంద్ర సీబీఎస్ఈ పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.పాఠశాల డైరెక్టర్లు షింటో ఇమ్మానెయిల్, సైజు థామస్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. మంచి విలువలు, క్రమశిక్షణతో విద్యార్థులను తీర్చిదిద్దే గురువుల సేవలు సమాజానికి ఆదర్శమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించి, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ లీజా జాయ్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మనజనప్రగతి
జనం కోసం.. అక్షర ప్రగతి... తెలుగు దినపత్రిక
06- 09 - 2026

## కడప ప్రేమాలయ నిరాశ్రయుల వసతి గృహంలో విజయ కుమారిచే అన్న ప్రసాద వితరణ



**కడప మన జనప్రగతి సెప్టెంబర్ 5:**–కడప జడ్పీ కాంప్లెక్స్ దగ్గరలో ప్రేమాలయ నిరాశ్రయుల వసతి గృహంలో పేదలకు శనివారం కడప ఎంఈఓ ఆఫీస్ లో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేసే పి విజయ కుమారి తన తల్లి పి గోపాలమ్మ ఆరవ వర్ధంతి పురస్కరించుకొని మధ్యాహ్నం నిరాశ్రయులకు అన్నప్రసాద వితరణ అందించారు, ఈ సందర్భంగా విజయ కుమారి మాట్లాడుతూ అమ్మ గోపాలమ్మ 6 సంవత్సరాల కిందట మృతి చెందారని అమ్మ జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం కడప నగరంలో నిరాశ్రయులకు అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నానని తెలిపారు, కడప ప్రేమాలయ నిరాశ్రయుల వసతి గృహం నిర్వాహకులు సహకారాలు అందించినందుకు వారికి విజయ కుమారి కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**తొండూరు మన జనప్రగతి సెప్టెంబర్ 05:**–మండల పరిధిలోని తొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు ఎం.వి రమణ ఆధ్వర్యంలో శనివారం రోజున సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. రమణ మాట్లాడుతూ రాధాకృష్ణన్ చేసిన జీవనశైలిని జీవిత విశేషాలను,సేవలను విద్యార్థులకు విపులంగా వివరించి, తల్లి జన్మనిస్తే, తండ్రి లోకాన్ని చూపిస్తే, ఉపాధ్యాయుడు ఆ లోకంలో ఎలా జీవించాలో నేర్పిస్తాడు అని ఆయన సేవలను ప్రత్యేక సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహిస్తున్నారని అప్పటి నుంచి ఉపాధ్యాయుల గొప్పతనాన్ని గురించి విద్యార్థులకు తెలియచేశారు. ఆయన ఉపాధ్యాయ వృత్తికి కీలకమయిన వ్యక్తి అని ఆయన స్ఫూర్తితో విద్యార్థుల భవిష్యత్తుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఆయన తెలియజేశారు .పాఠశాల విద్యార్థులందరూ ఉపాధ్యాయులను దుశ్శాలువాతో మరియు మెమెంటోలతో సత్కరించి ఉపాధ్యాయుల పట్ల విద్యార్థులకు ఉన్న గౌరవాన్ని అభిమానాన్ని తెలియపరిచారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రేమ పేరుతో మోసం.. యువకుడి రిమాండ్



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి సెప్టెంబర్ 05:**– ప్రేమించి పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసానికి పాల్పడిన ఓ యువకుడిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు తరలించినట్లు పులివెందుల అర్బన్ సీఐ పురుషోత్తమ రాజు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం పులివెందుల పట్టణంలోని రోటరీపురానికి చెందిన జ్యోతి (27), వైఎస్సార్ జిల్లా మైలవరం మండలానికి చెందిన చంద్ర కృష్ణ (26) గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. చంద్ర కృష్ణ రోటరీపురంలో ఉన్న బంధువుల (అత్తగారి) ఇంటికి వస్తూ పోతూ యువతితో పరిచయం పెంచుకున్నాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి 2017 నుంచి ఆమెతో సంబంధం కొనసాగించాడు. తీరా ఇప్పుడు పెళ్లి చేసుకోవాలని జ్యోతి కోరగా అతడు ముఖం చాటేసి మోసానికి దిగాడు. ఈ విషయమై న్యాయం చేయాలని బాధిత యువతి స్థానిక సీఐ పురుషోత్తమ రాజును ఆశ్రయించి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదుపై స్పందించిన సీఐ,వెంటనే సమగ్ర విచారణ చేపట్టారు. నిందితుడు చంద్ర కృష్ణపై కేసు నమోదు చేసి, అతడిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కు పంపినట్లు వెల్లడించారు. మహిళలను,యువతులను ప్రేమ పేరుతో మోసం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

## శ్రీ రామాలయం,మాతమ్మ దేవాలయాల నిర్మాణానికి భూమి పూజ



**చిట్వేలి మన జనప్రగతి సెప్టెంబర్ 05:**–చిట్వేలి మండలం లోని కంపసముద్రం కందులవారి పల్లి పంచాయతీ పరిధిలోని బాలాజీ నగర్‌లో మాతమ్మ దేవాలయం, ఎస్టీ కాలనీలో శ్రీ రామాలయం నిర్మాణానికి శనివారం భూమి పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల ప్రజల ఆధ్యాత్మిక ఆకాంక్షలకు అనుగుణంగా ఆలయాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. బాలాజీ నగర్‌లో మాతమ్మ దేవాలయ నిర్మాణానికి మాజీ సర్పంచ్ ఏదోటి రాజశేఖర్ నాయుడు భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గ శాసనసభ్యులు అరవ శ్రీధర్,కుడా చైర్మన్, రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ బాధ్యులు ముక్కా రూపానంద రెడ్డి సహకారంతో శ్రీవాణి ట్రస్ట్ ద్వారా మాతమ్మ దేవాలయ నిర్మాణానికి రూ.20 లక్షల ఆర్థిక సహాయం అందినట్లు తెలిపారు. శ్రీవాణి ట్రస్ట్ అందిస్తున్న నిధులతో మాతమ్మ దేవాలయ నిర్మాణాన్ని పూర్తి చేసి, భక్తులకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నట్లు రాజశేఖర్ నాయుడు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో దేవాలయాల నిర్మాణానికి సహకారం అందించడం ద్వారా ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలను మరింత బలోపేతం చేయవచ్చని అన్నారు. కంపసముద్రం కందులవారిపల్లిలోని ఎస్టీ కాలనీలో శ్రీరామాలయం నిర్మాణానికి కూడా రాజశేఖర్ నాయుడు భూమి పూజ నిర్వహించారు. ప్రజల చిరకాల ఆకాంక్ష మేరకు శ్రీరామాలయ నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు. శ్రీవాణి ట్రస్ట్ అందిస్తున్న ఆర్థిక సహకారంతో ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. ఒకే రోజు రెండు ఆలయాల నిర్మాణానికి భూమి పూజ జరగడంతో ఆయా ప్రాంతాల్లో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ఆలయాల నిర్మాణంతో భక్తులకు పూజా కార్యక్రమాలకు అనువైన వసతి ఏర్పడటంతో పాటు,గ్రామాల్లో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పెంపొందుతుందని ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకురాలు ముక్కా వరలక్ష్మి, రాజుకుంట మాజీ సర్పంచ్ గుత్తి నరసింహ, గ్రామ పెద్దలు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొని ఆలయ నిర్మాణానికి తమ సహకారం అందిస్తామని తెలిపారు.

## సమాజంలో విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనది



**కర్నూలు బ్యూరో మన జన ప్రగతి సెప్టెంబర్ 05**–సమాజంలో విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైనదని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్. శంకర్ శర్మ అన్నారు. శనివారం ఒలంపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్టీబీసీ కళాశాలలో ఉపాధ్యాయుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ శంకర్ శర్మ హాజరయ్యారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి ముఖ్య అతిథులు డాక్టర్. శంకర్ శర్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వివిధ విద్యా సంస్థలకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను డాక్టర్. శంకర్ శర్మ సన్మానించారు. ఈసందర్భంగా డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ గొప్పతనాన్ని వివరించారు. ఉపాధ్యాయుల ద్వారానే సమాజం నిర్మించబడుతుందన్నారు. ప్రస్తుతం డిజిటల్ టెక్నాలజీ ఎంత అభివృద్ధి చెందిన ఉపాధ్యాయుల ప్రాధన్యత మాత్రం వెలకట్టలేనిదన్నారు. ఈకార్యక్రమంలో ఎస్టీబీసీ కళాశాల కరస్పాండెంట్ ఆర్ఆర్డీ సజీవరాజు,రిటైర్డ్ డీఎస్పీ మహబూబ్ బాష, ఒలింపిక్ అసోసియేషన్ నాయకులు నాగరత్నమయ్య, ప్రిన్సిపాల్ సునీత రోజ్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చంద్రబాబుకు పులివెందుల ఏపీ ఎన్జీవో సంఘం కృతజ్ఞతలు

### పీఆర్సీ,డీఏలు,సరెండర్ లీవుల సాధనపై ఉద్యోగుల హర్షం

### జేఏసీ చైర్మన్ ఆలపర్తి విద్యాసాగర్‌కు అండగా ఉంటామని ప్రకటన




**పులివెందుల అర్బన్ మన జనప్రగతి సెప్టెంబర్ 05:**–రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పులివెందుల తాలూకా ఏపీ ఎన్జీవో సంఘం తరఫున ఉద్యోగులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో భాగంగా పీఆర్సీ కమిటీ నియామకం,డీఏల ప్రకటనతో పాటు ఒక విడత సరెండర్ లీవుల మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు,జేఏసీ చైర్మన్ ఆలపర్తి విద్యాసాగర్‌కు సంఘం నేతలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పులివెందుల ఏపీ ఎన్జీవో సంఘం అధ్యక్షులు గజ్జల జగన్నాథ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై సానుకూలంగా స్పందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఉద్యోగులకు భవిష్యత్తులో రావాల్సిన మిగిలిన బకాయిలను కూడా త్వరితగతిన సాధిస్తారనే నమ్మకం ఉందని పేర్కొన్నారు. ఈ పోరాటంలో రాష్ట్ర జేఏసీ చైర్మన్ ఆలపర్తి విద్యాసాగర్ నాయకత్వానికి పులివెందుల తాలూకా ఉద్యోగులు ఎల్లప్పుడూ వెన్నంటి ఉంటారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ట్రెజరర్ రామ గంగాధర్ రెడ్డి యాదవ్,ఉపాధ్యక్షులు ప్రభు కుమార్,తాలూకా పరిధిలోని ఉద్యోగులతో పాటు గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు.

## నెల్లిబండలో కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ



**దేవనకొండ మన జనప్రగతి సెప్టెంబర్ 05:**–దేవనకొండ మండలంలోని నెల్లిబండ గ్రామంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో నూతన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. స్థానిక వీఆర్వో సూర్యచంద్రతో పాటు జనసేన పార్టీ నాయకులు పాల్గొని అర్హులైన రైతులకు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి రైతుకు సకాలంలో పట్టాదారు పాస్‌పుస్తకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు బోయ రంగస్వామి, ఎం. రవికాంత్, ఈ. రవికుమార్, కె. రఘు, ఈ. చంద్రతో పాటు స్థానిక రైతులు, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఈడీ కళాశాలలపై కఠిన చర్యలు తీసుకోవాలి

- కళాశాలల గుర్తింపు,మౌలిక వసతులపై అధికారులు తనిఖీలు చేయాలి



**కడప మన జనప్రగతి సెప్టెంబర్ 05:**–కడప జిల్లాలో శాశ్వత భవనాలు, కనీస మౌలిక వసతులు లేని కొన్ని బీఈడీ కళాశాలలు విద్యార్థులకు అడ్మిషన్లు నిర్వహిస్తున్నాయనే ఫిర్యాదులపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి కడప జిల్లా అధ్యక్షుడు సిహెచ్. నర్సింహులు డిమాండ్ చేశారు. కొన్ని కళాశాలల్లో కళాశాల పేరు, గుర్తింపు, అనుమతులు, కోర్సు వివరాలు తెలిపే బోర్డులు కూడా సక్రమంగా లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు. బీఈడీ కళాశాలల్లో తరగతి గదులు, గ్రంథాలయం, ప్రయోగశాలలు, అర్హత కలిగిన అధ్యాపకులు తదితర మౌలిక వసతులు ఉన్నాయా లేదా అధికారులు తనిఖీ చేయాలని కోరారు. కళాశాలలకు అధికారిక గుర్తింపు, అనుమతులు ఉన్నాయా, నిబంధనలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించారా, అర్హత కలిగిన అధ్యాపకులు పనిచేస్తున్నారా, విద్యార్థులకు సరైన బోధన, శిక్షణ అందుతున్నదా అనే అంశాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని నర్సింహులు కోరారు. నిబంధనలకు విరుద్ధంగా కళాశాలలు నిర్వహిస్తున్నట్లు తేలితే అడ్మిషన్లు నిలిపివేసి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు విద్యార్థుల ప్రయోజనాలను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులు, తల్లిదండ్రులు బీఈడీ కళాశాలలో చేరే ముందు ఆ కళాశాల గుర్తింపు, అనుమతులు, మౌలిక వసతుల వివరాలను పరిశీలించాలని సూచించారు.

## డీసీఎంయూఎన్ - 2026లో పాల్గొన్న హెచ్‌పీఎస్ కడప విద్యార్థులు



**కడప మన జనప్రగతి సెప్టెంబర్ 05:**–హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (హెచ్‌పీఎస్) కడపకు చెందిన పది మంది విద్యార్థుల బృందం ఇండోర్‌లోని డాలీ కాలేజీలో ఆగస్టు 29 నుంచి 31 వరకు నిర్వహించిన ప్రతిష్ఠాత్మక డాలీ కాలేజ్ మోడల్ యునైటెడ్ నేషన్స్ (డీసీఎంయూఎన్)2026లో పాల్గొంది. 'నెక్సస్ టెంపోరిస్: షేపింగ్ టుమారో బై రిఫ్లెక్టింగ్ ఆన్ యెస్టర్‌డే' అనే ఇతివృత్తంతో నిర్వహించిన ఈ సదస్సులో విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా దౌత్యం, విమర్శనాత్మక ఆలోచన, పరిశోధన, చర్చలు, ప్రసంగ నైపుణ్యాలను మెరుగుపర్చుకునే అవకాశం పొందారు. ఈ కార్యక్రమంలో ఎ. ధ్రితి, ఓ. జీవికా రెడ్డి, పి. గోవింద కార్తికేయ, ఎస్. రయ్యాన్ సిలార్, ఆర్. కృతన్య రెడ్డి, ఎస్. అబ్దుల్ షయాన్, ఎస్. మహమ్మద్ అయాన్, ధ్రువ్ శ్రేయాస్ రెడ్డి, డి. సాయి మేఘనా రెడ్డి, లోచన సాయి ప్రియ పాల్గొన్నారు. విద్యార్థుల బృందానికి పాఠశాల ప్రిన్సిపాల్ అమిత్ సింగ్ నాయకత్వం వహించగా, ఉపాధ్యాయురాలు కె.ఎన్. దివ్యశ్రీ ఎస్కార్ట్ టీచర్‌గా వ్యవహరించారు. ఈ సదస్సుతో విద్యార్థుల్లో విస్తృత దృక్పథం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ప్రపంచ వ్యవహారాలపై అవగాహన పెరిగిందని పాఠశాల యాజమాన్యం తెలిపింది. ప్రపంచ స్థాయి అంశాలపై అవగాహన కలిగిన, ఆత్మవిశ్వాసంతో కూడిన నాయకులుగా విద్యార్థులను తీర్చిదిద్దేందుకు హెచ్‌పీఎస్ కడప కృషి చేస్తోందని పేర్కొంది.

## వైవీయూలో ఆచార్య జేసీ బోస్ సెమినార్ హాల్ ప్రారంభం






**కడప మన జనప్రగతి సెప్టెంబర్ 05:**–యోగి వేమన విశ్వవిద్యాలయం లోని సైన్స్ బ్లాక్ లో ఆధునీకీకరించిన సెమినార్ హాల్ ను శనివారం ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ ప్రారంభించారు. ఆ సెమినార్ హాల్ కు భారతదేశానికి చెందిన ప్రముఖ శాస్త్రవేత్త జగదీష్ చంద్ర బోస్ పేరుతో సెమినార్ హాల్ గా నామకరణం చేశారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్ మాట్లాడుతూ గురుపూజోత్సవం రోజున ప్రఖ్యాత సైంటిస్ట్ జేసీ బోస్ పేరుతో ప్రారంభించడం సంతోషకరమన్నారు. విజ్ఞాన కేంద్రంగా సెమినార్ హాల్ ఉపయోగపడనుందన్నారు. న్యాక్, ఎన్.ఐ.ఆర్.ఎఫ్ ర్యాంకింగ్, వచ్చేలా కృషి జరగాలన్నారు. ప్రామాణిక జర్నల్స్ స్కోపస్, వెబ్ ఆఫ్ సైన్స్ లో పరిశోధనా పత్రాల పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పేటెంట్స్ కోసం ప్రయత్నం చేయాలన్నారు. పరిశోనల్లో నాణ్యత లేకపోతే డాక్టరేట్ అందుకున్న వారు అవకాశాలు పొందలేరన్నారు. విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ముందు నుంచే శ్రమించాలన్నారు. ఈ సందర్భంగా ప్రాంగణంలో వి.సి.ఆచార్య బెల్లంకొండ రాజశేఖర్,ప్రిన్సిపల్ ప్రొఫెసర్ టి.శ్రీనివాస్,రిజిస్ట్రార్ ఆచార్య పి.పద్మ, ఆచార్య ఎ.మధుసూధనరెడ్డి, మొక్కలు నాటారు. ఆచార్యులు, సహ ఆచార్యులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్‌లో కర్నూల్ రేంజ్ రన్నరప్

### - ట్రోఫీ అందుకున్న పులివెందుల ట్రాఫిక్ సీఐ ప్రసాదరావు



**అమరావతి/పులివెందుల అర్బన్ మన జనప్రగతి సెప్టెంబర్ 05:** రాష్ట్ర ప్రథమ స్పోర్ట్స్ మరియు డ్యూటీ మీట్‌లో పులివెందుల ట్రాఫిక్ సీఐ జి.ప్రసాదరావు ప్రతిభ కనబరిచి కర్నూల్ రేంజ్ జట్టు రన్నరప్‌గా నిలవడంలో కీలక పాత్ర పోషించారు. 'శాస్త్రీయ దర్యాప్తు సహాయకాలు' (సైంటిఫిక్ ఎయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ ) విభాగంలో కర్నూల్ రేంజ్ తరఫున ప్రత్యేక జట్టు సభ్యుడిగా ఆయన పాల్గొన్నారు. నేర దర్యాప్తులో శాస్త్రీయ పద్ధతులు,ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలో విశేష ప్రతిభ చాటారు. ఏపీఎస్పీ 6వ బెటాలియన్ ఆవరణలో నిర్వహించిన ముగింపు వేడుకల్లో స్పోర్ట్స్ ఐజీ కేవీ మోహన్ రావు చేతుల మీదుగా సీఐ ప్రసాదరావు ట్రోఫీతో పాటు ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా దర్యాప్తు నైపుణ్యాల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన ఆయనను పలువురు పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

# తల్లిదండ్రుల సమావేశం..

**• సమావేశానికి హాజరైన చైర్మన్ సుజాత దేవి**



**తొండూరు మన జనప్రగతి సెప్టెంబర్ 05:**–తల్లి దండ్రుల సమావేశ చైర్మన్ డి.ఆర్ సుజాత దేవి సహాయ వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి పులివెందుల మరియు వసతిగృహ సంక్షేమ అధికారి ఉమర్ ఫరూక్ ఆధ్వర్యములో ప్రభుత్వ బీసీ బాలుర వసతి గృహము, తొండూరు నందు తల్లిదండ్రుల సమావేశము ఏర్పాటుచేయడము జరిగినది.తల్లిదండ్రుల సమావేశ కార్యక్రమానికి మాజీ జడ్పీటీసీ వి.శివమోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా ఆహ్వానించడం జరిగింది తల్లిదండ్రుల గురించి వసతి గృహం యొక్క పరిశుభ్రతను మరియు చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రతను మరింత మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన తగిన చర్యలపై చర్చించడం జరిగింది.మౌలిక సదుపాయాలు వసతి గృహంలో తాగునీటి సరఫరా,విద్యుత్,శానిటేషన్ సమస్యలపై చర్చించి,వాటి పరిష్కారానికి నిర్ణయాలు తీసుకోవడం జరిగినది.వసతి గృహ విద్యార్థులు చదువులో కనబరుస్తున్న ప్రతిభను గుర్తిస్తూ,వారి ఇటీవలి పరీక్షా ఫలితాలపై తల్లిదండ్రులతో విస్తృతంగా చర్చించి చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సాధించాలని నిర్ణయించుట విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయడానికి ట్యూటర్ల నియామకం గురించి,అలాగే వారు విద్యార్థులకు వారానికి ఒక్క సారి నిర్వహిస్తున్న పరీక్షల తీరుతెన్నుల గురించి తల్లిదండ్రులకు వివరించడం జరిగినది.విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్యం,విద్యార్థుల సంరక్షణ, మెనూ ప్రకారము పౌష్టికాహారం మరియు వారు పాటించాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత (పర్సనల్ హైగినే ) పట్ల తల్లిదండ్రులకు, విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో సంక్షేమ అధికారి ఉమర్ ఫరూక్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వెంకట రమణ, ఉపాధ్యాయులు ప్రదీప్ కుమార్, వెంకట సతీష్,సూరి,లక్ష్మీనారాయణ,ట్యూటర్లు మునేశ్వరి,లక్ష్మీనరసమ్మ వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న పులుపుతూరి సుజాత





**అన్నమయ్య బ్యూరో మన జనప్రగతి సెప్టెంబర్ 05:**–గురుపూజోత్సవం సందర్భంగా మదనపల్లెలో నిర్వహించిన కార్యక్రమంలో రాయచోటి మండలం దూళ్లవారిపల్లెకు చెందిన ఉపాధ్యాయురాలు పులుపుతూరి సుజాత జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు. జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్, మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాష, డీఈఓ సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా ఆమె అవార్డును స్వీకరించారు.పులుపుతూరి వెంకటరమణ, నారాయణమ్మ దంపతుల రెండో సంతానమైన సుజాత 2010 నవంబర్ 4న సుండుపల్లి మండలంలోని ఎంపీపీ పాఠశాల వావిలఒడ్డుబిడికిలో ఉపాధ్యాయురాలిగా చేరారు.అక్కడ 11 సంవత్సరాలు సేవలందించి విద్యార్థులు,తల్లిదండ్రులు,గ్రామస్థుల నుంచి మంచి గుర్తింపు పొందారు. నాడునేడు కార్యక్రమాలు లేని సమయంలో సైతం పాఠశాలకు గేటు,నేమ్‌బోర్డు ఏర్పాటు చేయడంలో ఆమె ప్రత్యేక చొరవ చూపారు.2021 జనవరి 14 నుంచి రామాపురం మండలంలోని ఎంపీపీ పాఠశాల బీసీ కాలనీలో ఉపాధ్యాయురాలిగా సేవలందిస్తున్నారు. విద్యార్థుల పట్ల అంకితభావంతో పనిచేస్తూ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన సుజాతను తోటి ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

# వేంపల్లె ఉర్దూ జూనియర్ కళాశాల చైర్మన్‌గా మహబూబ్ బాషా



**వేంపల్లె మన జనప్రగతి సెప్టెంబర్ 05:**–స్థానిక ప్రభుత్వ ఉర్దూ జూనియర్ కళాశాల చైర్మన్ గా మహబూబ్ బాషా ను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రవి తెలిపారు.శనివారం ఉర్దూ జూనియర్ కళాశాలలో కళాశాల చైర్మన్ గా ఎన్నికైన వేంపల్లెకు చెందిన ఎంహెచ్ పిఎస్ పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జ్ మహబూబ్ బాషాను కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రవి ,కళాశాల సిబ్బంది శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.రవి మాట్లాడుతూ ఉర్దూ కళాశాల అభివృద్ధికి నూతన చైర్మన్ గా ఎన్నికైన మహబూబ్ బాషా పాటు పడాలని కోరారు.విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు అధ్యాపకులకు సహకరించాలని కోరారు.అనంతరం నూతన కళాశాల చైర్మన్ గా ఎంపికైన మహబూబ్ బాషా మాట్లాడుతూ తన వంతు ఉర్దూ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అన్ని వర్గాలకు చెందిన విద్యార్థులు కూడ ఉర్దూ జూనియర్ కళాశాలలో చేరేందుకు అవకాశం ఉందని తెలిపారు.కూటమి ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలలో విద్యాభాస్యం చేసే విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలతో పాటు నాణ్యమైన మధ్యాహ్న భోజన పథకం కూడ అమలు చేస్తున్నట్లు తెలిపారు.ఉర్దూ కళాశాలలో అన్ని కోర్సులు ఉన్నాయాని కాబట్టి ప్రతి విద్యార్థి ఉర్దూ కళాశాలలో చేరాలని కోరారు. విద్యార్థులకు మౌలిక సదుపాయాలతో పాటు ల్యాబ్ సౌకర్యం కూడ ఉందని తెలిపారు.అనంతరం నూతన చైర్మన్ గా ఎంపికైన మహబూబ్ బాషాను కళాశాల తరుపున శాలువాతో అధ్యాపకులు, విద్యార్థులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ పిఎస్ సభ్యులు సుబహన్, కరీముల్లా, గౌసా, సంధాని, అధ్యాపకులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మేముసైతం ద్వారా 24 మంది విద్యార్థులకు 2 లక్షల 60 వేల చెక్కుల పంపిణీ



**కాకినాడ మన జనప్రగతి సెప్టెంబర్ 05:**–మేము సైతం సేవా సంఘం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో సంఘం మొదటి ఏడాది పూర్తి అయిన సందర్భంగా 10వ తరగతిలో 500 మార్కులు పైగా సాధించిన 24 మంది విద్యార్థులకు 10 వేల రూపాయలు చొప్పున చెక్కులను పంపిణీ చేశారు.శనివారం జగన్నాథపురం ఘాటీ సెంటర్లో ఉన్న జిఎంసి బాలయోగి పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే విద్యార్థులకు చెక్కులతో పాటు పాఠశాలకు ఒక కంప్యూటర్ బహూకరించారు.ఈ కార్యక్రమానికి సహకరించిన వారిని వేదిక మీద మేము సైతం అధ్యక్షుడు దుగ్గన నాగరాజు (బాబ్జి) శాలువాతో సత్కరించారు. కులాలతో సంబంధం లేకుండా ప్రతిభ చూపిన వారికి విద్యా ప్రోత్సాహం అందించామని బాబ్జి చెప్పారు.కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సహాయార్థ నిమిత్తం ఇద్దరు పీఆర్వోలను ఏర్పాటు చేసామని వారి సేవలను వినియోగించుకోవాలని బాబ్జి చెప్పారు. తాము విద్య, వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో ఈ సంస్థను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో కొండమూరి గంగాధర్, ఎల్ టిక్కూ, ప్రెసింగి ఆదినారాయణ,ఆకుల వెంకట రమణ,పెద్దాడ సుబ్బారాయుడు, బొబ్బిలి గోవిందు, సబ్బతి ఫణీశ్వర రావు,డోకుబుర్ర భద్రం,జ్యోతుల రాంబాబు,యెనిమిరెడ్డి మాలకొండయ్య,దేగల రమేష్,గుత్తుల రమణ,డాక్టర్ కొండమూరి సత్యనారాయణ,నందికోళ్ల అంజిబాబు, పేపకాయల రామకృష్ణ,చిలుకూరి రామ్ కుమార్, షేక్ ఇస్మాయిల్,అనిశెట్టి రామకృష్ణ,బడే వెంకట కృష్ణ,పంపన రామక్రిష్ణ ,విద్యార్థులు,వారి తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు..

## సేవాతత్పరుడు,నేత్రవైద్య దిగ్గజం డా.పురుషోత్తమరెడ్డి

# చిరస్మరణీయుడు: వైఎస్ మనోహర్ రెడ్డి



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి సెప్టెంబర్ 05:**అసంఖ్యాక నేత్ర శస్త్రచికిత్సలతో వేలాదిమంది జీవితాల్లో వెలుగులు నింపి, మరణానంతరం కూడా తన కళ్లను దానం చేసిన మహనీయుడు డాక్టర్ పురుషోత్తమరెడ్డి అని వైఎస్సార్‌సీపీ పులివెందుల మునిసిపల్ ఇంచార్జ్ వైఎస్ మనోహర్ రెడ్డి కొనియాడారు.పులివెందుల ఉత్తమ శాసనసభ్యునిగా ఆయన చేసిన సేవలు చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినవని పేర్కొన్నారు.దివంగత శాసనసభ్యులు,ప్రముఖ నేత్ర వైద్యులు డాక్టర్ పురుషోత్తమ రెడ్డి 8వ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక ముద్దనూరు రోడ్డులోని వికలాంగుల కమ్యూనిటీ భవనంలో సంస్మరణ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా వైఎస్ మనోహర్ రెడ్డి,మునిసిపల్ మాజీ చైర్మన్ వల్లెపు వరప్రసాద్ తదితరులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం ఆయన ఆత్మశాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు.పట్టణ వైఎస్సార్‌సీపీ నాయకులు హాలుగంగాధర రెడ్డి,పార్నపల్లి కిషోర్,వికలాంగుల నెట్‌వర్క్ అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి,కార్యవర్గ సభ్యులు శివాజీ రాజారెడ్డి, మహమ్మద్ రఫీ,ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల దినోత్సవ సందర్భంగా ఘన సన్మానం





**గాలివీడు మన జనప్రగతి సెప్టెంబర్ 05:**–గాలివీడు రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు, బాల్య వివాహ నిరోధక అధికారులకు ఘన సన్మానం జరిపారు.స్థానిక గాలివీడు మండల కేంద్రంలో రెడ్స్ సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవం (గురుపూజోత్సవం) పురస్కరించుకుని గురువందనంతో పాటు సామాజిక బాధ్యతగా బాల్య వివాహాలను అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్న బాల్య వివాహ నిరోధక అధికారులను ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యా రంగంలో విశేష సేవలు అందిస్తున్న గాలివీడు మండల విద్యాశాఖాధికారి శ్రీనివాసులు,కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపాల్ శిల్ప, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సోని, గాలివీడు పంచాయతీ కార్యదర్శి శివకుమార్ మరియు మహిళా పోలీస్ షబానా ప్రతినిధులను దృశ్యాలవాలతో, ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు.సమాజంలో బాల్య వివాహాల నిర్మూలనకు మరియు విద్యారంగ అభివృద్ధికి వీరు అందిస్తున్న సేవలు అభినందనీయమని, రాబోయే రోజుల్లో కూడా ఇదే రకమైన సామాజిక చైతన్యాన్ని తీసుకురావాలని నిర్వాహకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసులు, కస్తూరిబా బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ శిల్ప, పంచాయతీ కార్యదర్శి శివ కుమార్,ఐసీడీఎస్ సూపర్ వైజర్ సోని,మహిళా పోలీస్ షబానా,రెడ్స్ సిబ్బంది భారతమ్మ,నాగేశ్వరి పలువురు ఉపాధ్యాయులు మరియు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# హెడ్ కానిస్టేబుల్‌గా పి.శివ మహేష్‌కు పదోన్నతి... డీఎస్పీ అభినందనలు



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి సెప్టెంబర్ 05:** పులివెందుల ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న పి.శివ మహేష్ హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందారు.జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు ఆయనకు ఈ ప్రమోషన్ లభించింది.ఈ సందర్భంగా పులివెందుల డీఎస్పీ మురళి శివ మహేష్‌ను ప్రత్యేకంగా అభినందించి,శుభాకాంక్షలు తెలియజేశారు.భవిష్యత్తులో కూడా ఇదే అంకితభావంతో విధులు నిర్వహించి శాఖకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొని నూతన హెడ్ కానిస్టేబుల్‌కు అభినందనలు తెలిపారు.

# వేంపల్లె సాయి రజిత గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో గండి అంజన్న భక్తులకు అన్నదానం.

**• భారీగా తరలివచ్చిన భక్తజనం**

**• గత పదేళ్ల నుంచి నిర్వహణ**



**వేంపల్లె మన జనప్రగతి సెప్టెంబర్ 05:**–స్థానిక సాయిరజిత గ్యాస్ ఏజెన్సీ ఆధ్వర్యంలో గండి వీరాంజనేయ స్వామి దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. శ్రావణమాస నాల్గో శనివారం సందర్భంగా గండి రోడ్డు లోని సాయి రజిత ఫిల్లింగ్ స్టేషన్ వద్ద భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ప్రతి ఏటా శ్రావణమాస ఉత్సవాల్లో భాగంగా వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు గండి క్షేత్రానికి విచ్చేసి స్వామి వారిని దర్శించుకుంటారు. గత పదేళ్ల నుంచి ప్రతి ఏటా నాల్గో శని వారం వేంపల్లె మండల జడ్పీటిసి సభ్యుడు మాచిరెడ్డి రవికుమార్ రెడ్డి పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ అన్నదానంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని భక్తులకు అన్నదానం పంపిణీ చేశారు.

# పేదలకు సీఎం సహాయ నిధి ఓవరం

**- టీడీపీ నేత జింక శ్రీనివాసులు**




**సిద్ధవటం మన జనప్రగతి సెప్టెంబర్ 05:**–పేద, నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ఓ వరంలా ఉపయోగపడుతోందని టీడీపీ నేత జింక శ్రీనివాసులు అన్నారు.శనివారం మాధవరం1 ఎస్‌కేఆర్ నగర్‌లోని తన నివాసంలో ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న ఎస్‌కేఆర్ నగర్‌కు చెందిన చింతగింజల ఓబులమ్మ ఆలే మహిళ కడప, హైదరాబాద్‌లోని ఆసుపత్రుల్లో చికిత్స పొందారని తెలిపారు. రాయలసీమ టీడీపీ కోఆర్డినేటర్ రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి సహకారంతో ఓబులమ్మకు రూ.1,41,610 సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైందని, కడప నగరంలోని తన కార్యాలయంలో బాధితురాలికి చెక్కును అందజేసినట్లు శ్రీనివాసులు తెలిపారు. నిరుపేదలకు అండగా నిలుస్తూ సీఎం సహాయ నిధి ద్వారా వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉక్కడాల శివ, జొన్నాదుల శ్రీనివాసులు, గుండ్ల సుబ్బరాయుడు, బిట్ట రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# వేంపల్లె శ్రీ చైతన్య హైస్కూల్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**- చిన్నారుల ప్రత్యేక వేషధారణలు, నృత్య ప్రదర్శనలు**

**వేంపల్లె మన జనప్రగతి సెప్టెంబర్ 05:**–స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. శనివారం డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని చిన్నారులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపాధ్యాయుల పట్ల గౌరవం, ప్రేమ, కృతజ్ఞతలను తెలియజేస్తూ విధ్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు, నాటికలు, ప్రత్యేక వేషధారణలు, ప్రసంగాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గురువులు అందిస్తున్న మార్గదర్శకత్వం, ప్రోత్సాహం, విలువలపై వివరించారు. ఉపాధ్యాయులు కేవలం పాఠ్యాంశాలను బోధించడమే కాకుండా విధ్యార్థుల భవిష్యత్ కు సరైన దిశానిర్దేశం చేస్తూ మంచి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతున్నారని విధ్యా ర్థుల ప్రసంగాలు కొనసాగాయి. అలాగే కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపా ణి రెడ్డిని ఉపాధ్యాయులందరూ కలిసి ఘనంగా సత్కరించారు.



# విద్యార్థులను దేశాన్ని ఉద్ధరించే.. మహోన్నత మూర్తులుగా తీర్చేది గురువులే

## జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధీమీనా

### జిల్లాలో అత్యుత్తమ సేవలందించిన 30 మంది గురువులకు ఉత్తమ పురస్కారాల ప్రదానోత్సవం

**కడప,మన జనప్రగతి సెప్టెంబర్ 05:-** విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దడమే కాకుండా.. దేశాన్ని ఉద్ధరించే మహోన్నత మూర్తులుగా.. తీర్చే నేర్పరితనం, గొప్పతనం ఒక్క గురువులకే సాధ్యం అని.. జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధీమీనా అభివర్ణించారు. శనివారం ఉదయం కలెక్టరేట్ లోని సభాభవన్ లో జరిగిన గురుపూజోత్సవం - 2026 వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా జాయింట్ కలెక్టర్ డా. నిధీమీనా తోపాటు.. డిఆర్వో మల్లికార్జునుడు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భానుప్రకాశ్, జిల్లా విద్యాశాఖాధికారి డా. శంశుద్దీన్, సమగ్రశిక్ష అభియాన్ ఏపిసి అనురాధ గౌరవ అతిధులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా జ్యోతిని వెలిగించి సభను ప్రారంభించిన ముఖ్య అతిథులు డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులు అర్పించారు. అనంతరం జేసీ డా. నిధీమీనా మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన డా. సర్వేపల్లి రాధాకృష్ణన్.. ఉపరాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా దేశానికి ఎనలేని సేవలందించారని.. విద్యా వ్యాప్తికి, విజ్ఞానానికి అత్యంత ప్రాధాన్యతను.. ఆదరణను అందించిన మహోన్నత మూర్తి జన్మదినాన్ని ఉపాధ్యాయ దినోత్సవంగా.. ప్రభుత్వం నిర్వహించడం గర్వించదగ్గ విషయం అన్నారు. చదువుకున్న ప్రతి ఒక్కరూ.. తమకు విద్యను, జ్ఞానాన్ని ప్రసాదించిన గురువులను ఎప్పటికీ మరిచిపోరాదని, మంచిని బోధించి విద్యాబుద్ధులు నేర్పించిన గురువులు దైవంతో సమానం అన్నారు. జన్మను ఇచ్చేది తల్లిదండ్రులయితే.. వారిని ప్రయోజకులుగా తీర్చి దిద్దేది గురువులు అన్నారు. గురువులు దైవంతో సమానం అన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి గురువు కూడా ఒకప్పుడు విద్యార్థే.. అని, ఇక్కడ ఉన్న వారందరూ గురువుల వద్ద అభ్యసనం చేసి వచ్చి.. ఈ స్థాయికి చేరినవారే అని గుర్తు చేశారు. గురువులు లేనిదే విద్య, విజ్ఞానం, అభివృద్ధి, గమ్యం లేదని.. విద్యార్థుల గమ్యాన్ని నిర్దేశించేది గురువులేనని.. అటువంటి గురువులకు ఈ సమాజంలో ఎప్పటికీ ప్రత్యేక స్థానం ఉందని జేసీ తెలిపారు.డిఆర్వో మల్లికార్జునుడు మాట్లాడుతూ... చిన్న వయసు నుండే ప్రతి బిడ్డ మీ వద్ద చదువుకుంటారని మీరు చెప్పే చదువులే వాళ్లకు దిశా నిర్దేశం అవుతాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేడు పేదలకు కార్పొరేట్ స్థాయి విద్య అందించాలనే ఉద్దేశంతో విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి.. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు కల్పిస్తున్నారన్నారు. ఏ పేద విద్యార్థి చదువుకు దూరం కాకూడదని విద్యా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని.. ప్రభుత్వం చేస్తున్న కృషికి.. ప్రతి ఉపాధ్యాయులు సహకరించాలని కోరారు. నేటి సమాజంలో ఉన్నత స్థాయిలో చదువులకు, ఉద్యోగాలకు విదేశాలకు వెళ్లాలన్నా ప్రాంతీయ భాష, మాతృభాషతో పాటు ఆంగ్ల మాధ్యమంపై, నైపుణ్య విలువలు, సాంకేతికతను కూడా తప్పనిసరిగా అలవర్చుకోవాలి కోరారు. సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా విద్యార్థి ఓటమి సమయంలో ధైర్యం చెప్పి, సరైన మార్గాన్ని చూపించి ముందుకు నడిపించేది గురువు మాత్రమే. సాంకేతికత సమాచారాన్ని అందించగలదు కానీ విద్యార్థిలో ఆత్మవిశ్వాసాన్ని నింపేది ఉపాధ్యాయుడే అన్నారు. గ్రంథాలయ చైర్మన్ భానుప్రకాశ్ మాట్లాడుతూ... సాంకేతికత ఎంత అభివృద్ధి చెందినా విద్యార్థికి సరైన దిశానిర్దేశం చేసి, ఓటమి సమయంలో ధైర్యం చెప్పి ముందుకు నడిపించేది గురువు మాత్రమే. సాంకేతికత సమాచారాన్ని అందించగలదు కానీ విద్యార్థిలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, సమస్యలను అధిగమించే మార్గాన్ని చూపించేది ఉపాధ్యాయుడే అన్నారు. తరగతి గదిలో విద్యార్థుల సామాజిక, ఆర్థిక నేపథ్యాలు వేర్వేరుగా ఉన్నప్పటికీ ఉపాధ్యాయుడు ఎలాంటి భేదభావాలకు తావివ్వకుండా అందరినీ సమానంగా



తీర్చిదిద్దుతాడు. తన విద్యార్థుల్లో ఒకరు వైద్యుడు, మరొకరు శాస్త్రవేత్త, ఇంకొకరు ఉన్నతాధికారి కావాలనే ఆశయంతో వారికి విద్యాబోధన చేస్తాడన్నారు. విద్యార్థి సాధించే ప్రతి విజయాన్ని గురువు తన విజయంగా భావిస్తాడు. విద్యార్థి భవిష్యత్తుకు బలమైన పునాది వేసే నిస్వార్థ సేవకుడు ఉపాధ్యాయుడు. భవిష్యత్తులో ఏ స్థాయికి ఎదిగినా తమ గురువుల ఆశీస్సులు, మార్గదర్శకత్వాన్ని విద్యార్థులు ఎప్పటికీ మరువకూడదు. అదేవిధంగా దేశ ప్రగతిలో వ్యవసాయ రంగం, రైతుల పాత్రను కూడా విస్మరించరాదు. వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేస్తే దేశ ప్రగతిపై ప్రభావం పడుతుంది. రైతులు, ఉపాధ్యాయులు దేశ నిర్మాణంలో కీలకమైన శక్తులని ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు.జిల్లా విద్యాశాఖ అధికారి డా. శంశుద్దీన్ మాట్లాడుతూ... ప్రతి ఒక్కరి జీవితంలో మొదటి గురువు తల్లే. తల్లి ఒడిలోనే మనిషి తొలి మాట, తొలి అడుగు, మంచిచెడుల మధ్య తేడాను నేర్చుకుంటాడు. ఆ తర్వాత విద్యార్థి జీవితానికి సరైన దిశానిర్దేశం చేసి, భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయుడన్నారు. సాంకేతికత సమాచారాన్ని అందించగలదు కానీ విద్యార్థి ఓటమి సమయంలో ధైర్యం చెప్పి, "నేనున్నాను" అంటూ ముందుకు నడిపించేది గురువు మాత్రమే. విద్యార్థి సాధించే ప్రతి విజయాన్ని తన విజయంగా భావించే నిస్వార్థ వ్యక్తి ఉపాధ్యాయుడేనన్నారు. అందుకే జీవితంలో తొలి గురువైన తల్లిని, మన భవిష్యత్తుకు బాటలు వేసిన ఉపాధ్యాయులను ఎప్పటికీ గౌరవించాలని కోరారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులు అందరికీ పూజనీయులే అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉత్తమ ఉపాధ్యాయులుగా వివిధ రంగాలలో సేవ చేసిన వారిని గుర్తించడం జరిగిందన్నారు. రానున్న కాలంలో మరింత మంది ఈ కోవలేకి వచ్చే విధంగా మీరందరూ నాణ్యమైన విద్యా బోధన చేసి.. పిల్లల భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆయన తెలిపారు. జిల్లా ఎస్ఎస్ఏ ఏపిసి అనురాధ మాట్లాడుతూ... విద్య తో పాటు నైతిక విలువలు సంస్కారవంతమైన లక్షణాలు తో కూడిన విద్యా బోధన చేయాలని ప్రపంచంలో చదువుకు మించిన ఆస్తి మరొకటి లేదన్నారు. తల్లిదండ్రుల పేదరికం పోవాలన్నా వారికి సమాజంలో మంచి గౌరవం దక్కలన్న విద్యార్థులకు మంచి స్థానం రావాలన్నా చదువు ఒకటే మార్గం అన్నారు. చదువుకు మించిన ఆస్తి మరొకటి లేదని అటువంటి చదువు కోసం గురువులందరు పాటుపడాలన్నారు. గురువులంటే ధైర్యం, నమ్మకం, ఆచరణ, ఆదరణ వేదం, శాసనం అని.. గురువులందరూ పాఠశాలలో విద్యార్థులను తమ సొంత పిల్లలాగా భావించి విద్యా బోధన చేయాలని తెలిపారు. అనంతరం జిల్లాలోని ఉత్తమ సేవలు అందించిన 30 మంది ఉపాధ్యాయులు, అధ్యపకులకు.. ముఖ్య అతిథులు ఉత్తమ పురస్కార ప్రదానంతో పాటు.. ప్రశంసా పత్రాలు, జ్ఞాపికలను అందించి ఘనంగా సత్కరించారు.ఈ వేడుకల్లో భాగంగా పలువురు చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారులు రాజగోపాల్ రెడ్డి, శివప్రసాద్, నాగరాజు, మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు ఎన్.సీ.సీ కాడెట్ల ప్రతిభకు బంగారు పథకాలు



**చిట్వేలి మన జనప్రగతి సెప్టెంబర్ 05:-**జాతీయ స్థాయి ఎన్సీసీ శిబిరాల్లో విశేష ప్రతిభ కనబరిచి పాఠశాలకు పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చిన ఇద్దరు ఎన్.సీ.సీ క్యాడెట్లను ఎన్.సీ.సి నగర్ కడప నందు గ్రూప్ కమాండర్ కల్నల్ నరిందర్ కుమార్ శర్మ అభినందించి బంగారు పతకాలతో సత్కరించారు. థాల్ సైనిక్ క్యాంప్ ఇంటర్ డైరెక్టరేట్ స్పోర్ట్స్ షూటింగ్ చాంపియన్ షిప్ ఫైరింగ్ విభాగంలో ప్రతిభ కనబరిచిన చెంజి అక్షయ,అలాగే జాతీయ స్థాయి ఈబిఎస్‌బి క్యాంప్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించిన కొండప్ప గారి దీక్ష లను ఈ సందర్భంగా ఘనంగా అభినందించారని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సోఫియా, ఎన్‌సీసి అధికారి పసుపుల రాజశేఖర్ తెలిపారు.క్యాడెట్ల ప్రతిభను ప్రశంసించిన గ్రూప్ కమాండర్, వారి విజయాలకు గుర్తింపుగా బంగారు పతకాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు సోఫియా, ఎన్‌సీసీ అసోసియేట్ అధికారి పసుపుల రాజశేఖర్ క్యాడెట్లను అభినందించి, వారి కృషి, క్రమశిక్షణ, పట్టుదల ఇతర విద్యార్థులకు ఆదర్శమని పేర్కొన్నారు.ఎన్‌సీసీ శిక్షణ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, దేశభక్తి, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని వారు తెలిపారు. భవిష్యత్తులో కూడా మరిన్ని జాతీయ స్థాయి విజయాలు సాధించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఎన్‌సీసీ క్యాడెట్లు, విద్యార్థులు పాల్గొని అక్షయ, దీక్షలకు అభినందనలు తెలిపారు.

## చిట్వేలిలో వైభవంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**చిట్వేలి మన జనప్రగతి సెప్టెంబర్ 05:** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జన్మదిన సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఖాజా మొహిద్దీన్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ కు ఉపాధ్యాయ వృత్తిపట్ల గల అంకితభావం, సమాజంలో విద్యార్థుల అభ్యున్నతికి అయన చేసిన కృషిని కొనియాడారు. వారికి దేశం పట్ల గల సేవాభావాన్ని ఉపాధ్యాయ వృత్తి నుండి క్రమంగా దేశ అత్యున్నత పదవి అయిన రాష్ట్రపతిగా సర్వేపల్లి రాధాకృష్ణ గారు దేశానికీ చేసిన కృషిని తెలియజేశారు.



ఉపాధ్యాయుల వృత్తి వలన విద్యా ర్థులు,సమాజం బాగుపడితేనే ఉపాధ్యాయులు గౌరవిం పబడతారని ఎంఈఓ తెలియజేశారు.

మండల సీనియర్ ఉపాధ్యాయులు కామాటం వెంకటేశ్వర్లు, కాలేషా, నారాయణరెడ్డి మాట్లాడుతూ అన్ని వృత్తుల కన్నా ఉపాధ్యాయుల వృత్తి ఉత్తమైనదని మండలంలోని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థుల సమగ్ర విద్యా అభివృద్ధికి పాటుపడాలని కోరారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని కోరారు.

మండలం లోని నగిరిపాడు పాఠశాల ఉపాధ్యాయులు పెద్దిరెడ్డి, చెర్లోపల్లి పాఠశాల ఉపాధ్యాయులు జయమ్మ, నగిరిపాడు ఉప్పరపల్లి పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మీప్రసన్న లను మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉపాధ్యాయులు, సిబ్బంది గంగాదేవి సిఆర్‌పి రాజేష్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## పులివెందుల తూర్పు ఆంజనేయ స్వామి ఆలయంలో విశేష పూజలు

- కడియాల బ్రదర్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం
- భక్తులకు అన్నదానం చేసిన నేతలు





**పులివెందుల అర్బన్ మన జనప్రగతి సెప్టెంబర్ 05:-**పట్టణంలోని ప్రసిద్ధిగాంచిన తూర్పు ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రావణ శనివారాన్ని పురస్కరించుకుని కడియాల సుబ్బరాయుడు స్మారకార్థం ఆయన కుమారులు కడియాల లక్ష్మీనారాయణ,జనార్ధన్ ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పులివెందుల పుర ప్రముఖులు ఆలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టారు.ఆలయ ప్రధానార్చకులు వారికి తీర్థప్రసాదాలు అందజేసి వేదాశీర్వచనం పలికారు.అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానంలో అతిథులు,నిర్వాహకులు స్వయంగా పాల్గొని భక్తులకు భోజనాలు వడ్డించారు.ఈ సందర్భంగా మున్సిపల్ ఇంచార్జ్ వై.ఎస్.మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పవిత్ర శ్రావణ మాసంలో దైవ దర్శనం,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో పుణ్యఫలాన్ని ఇస్తుందని పేర్కొన్నారు.సమాజ సేవలో ముందుంటూ అన్నదానం చేపట్టిన కడియాల కుటుంబ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్,రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు వరప్రసాద్,వైకాపా పట్టణ అధ్యక్షుడు గంగాధర్ రెడ్డి,బలిజ సంఘం నాయకులు కొంగనపల్లి మురళి,మాజీ కౌన్సిలర్‌ఖాదర్ బాషా (జెండా మాను వీధి),అంకాలమ్మ దేవస్థానం మాజీ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్‌యర్వా వెంకట సుబ్బయ్య,తోటం శెట్టి హరి పాల్గొన్నారు.ఈ పూజా కార్యక్రమాలు, అన్నదానంలో కడియాల కుటుంబ సభ్యులు,బలిజ సంఘం నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





## "ఉన్నత లక్ష్యాలతో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి":మాజీ డీఆర్‌డీఓ చైర్మన్ డా. జి. సతీష్‌రెడ్డి

**తిరుపతి, మన జనప్రగతి, సెప్టెంబర్ 05:**విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధనకు ఆత్మవిశ్వాసంతో నిరంతరం కృషి చేయాలని ప్రముఖ ఏరోస్పేస్ శాస్త్రవేత్త, మాజీ డీఆర్‌డీఓ చైర్మన్ డా. జి. సతీష్‌రెడ్డి సూచించారు. తిరుపతిలోని మల్లారెడ్డి డీమ్డ్ టు బీ యూనివర్సిటీ ఆఫ్-క్యాంపస్‌లో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డా. సతీష్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పెద్ద కలలు కని, స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలని అన్నారు. జ్ఞానాన్ని పెంపొందించుకోవడంతో పాటు ఉపాధ్యాయులు, మార్గదర్శకుల సూచనలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్య, పరిశోధన, సాంకేతిక రంగాల్లో నూతన ఆవిష్కరణలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఉపాధ్యాయులకు సూచించారు.ప్రో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ సి. యువరాజ్ మాట్లాడుతూ మహిళా విద్యార్థులను స్కాలర్‌షిప్‌లతో ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ప్రిన్సిపాల్ డా. ఎన్. సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు.ఈ సందర్భంగా ఏపీ ప్రభుత్వ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత, ఎస్వీయూ రసాయన శాస్త్ర విభాగం ప్రొఫెసర్ వై.వి. రామిరెడ్డిని ఘనంగా సన్మానించారు. అనంతరం డా. జి. సతీష్‌రెడ్డిని కూడా సత్కరించారు. కార్యక్రమంలో డీన్ డా. మధుసూదన్‌రెడ్డి, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## కడప జిల్లా రైతుకు ప్రధాని మోదీ ప్రశంసలు

- ఘనంగా సన్మానించిన బీజేపీ నేతలు



**పులివెందుల అర్బన్ మన జనప్రగతి సెప్టెంబర్ 05:-** కడప జిల్లా పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం వెలిదండ్ల గ్రామానికి చెందిన ప్రగతిశీల రైతు వరదరాజు రెడ్డిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసించారు.అవకాడో సాగులో ఆయన సాధించిన అద్భుత విజయాన్ని ప్రధాని తన 137వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు.సాంప్రదాయ పంటలకు భిన్నంగా ఆధునిక పద్ధతులు,వినూత్న ఆలోచనలతో లాభసాటి పంటల వైపు అడుగులు వేస్తూ కడప రైతు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందడం విశేషం.ఈ సందర్భంగా కడప జిల్లా బీజేపీ కిసాన్ మోర్చా అధ్యక్షులు అన్నపురెడ్డి అశోక్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నేతలు వరదరాజు రెడ్డి అవకాడో తోటను సందర్శించి, ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించారు. వ్యవసాయ రంగంలో కొత్త ప్రయోగాలు చేసే రైతులకు ఆయన విజయం ఎంతో ఆదర్శప్రాయమని నేతలు కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ వంగల శశిభూషణ్ రెడ్డి,బీజేపీ కడప జిల్లా అధ్యక్షులు జంగిటి వెంకటసుబ్బారెడ్డి,నంద్యాల జిల్లా అధ్యక్షులు అభిరుచి మధు,చిత్తూరు జిల్లా ఇన్‌ఛార్జ్ లక్ష్మీనారాయణ రెడ్డి,సీనియర్ నాయకులు హరినారాయణ,పులివెందుల మండల అధ్యక్షులు నవీన్,లింగాల మండల అధ్యక్షులు రవి,తిమ్మనాయుడు,జిల్లా ఉపాధ్యక్షులు బత్తల పవన్ కుమార్,యెర్రు మల్లికార్జున రెడ్డి,చంద్రమోహన్ రెడ్డి, కుమ్మేత లక్ష్మీనారాయణ రెడ్డి పాల్గొన్నారు.అలాగే జిల్లా కార్యవర్గ సభ్యులు కాకర్ల రవిచంద్ర రెడ్డి,జిల్లా కార్యాలయ కార్యదర్శి సాయి ఈశ్వర్,ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ముప్పే వెంకట్ నాయుడు,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పుష్పలత నాయక్,సీనియర్ నేతలు మహేష్ రెడ్డి,జగన్, తిరుపాల్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, యుగంధర్,దస్తగిరి,కార్యదర్శి ఉపేంద్ర రెడ్డి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు వాజపేయి,నాయకులు పృథ్వీ తదితర నాయకులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

PRINTER, PUBLISHER AND OWNED BY **YADATI VIVEKANANDA REDDY YADAV**, AND PRINTED AT M/S GOKUL PUBLICATIONS, # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), PUBLISHED AT # 4-10-19, Ambakapalli Road, Pulivendula - 516390, Ysr/ Kadapa District, (Andhra Pradesh), Editor : YADATI VIVEKANANDA REDDY YADAV, E-Mail :manajanapragathi@gmail.com, Cell : 8125555507 RNI No : - APTEL/2021/80174